



AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సంపుటి : 02, సంచిక : 245 కర్నూలు : ఛీఫ్ ఎడిటర్ ఈశ్వరయ్య సెల్ : 9441626873, 8333857773, 13 సెప్టెంబరు 2024 పేజీలు : 8, వెల : రూ. 2

Eswaraiah : Cheif-Edit or Published : Kurnool, nandyala, ananthapuram, Prakasam, bapatla, gunturu, Alluri sitaramaraj, Ambedkar Kona sema, East Godavari, West Godavari, Kakinada, anakapalli,

## ఏచూరి మృతికి ప్రధాని మోదీ, రాహుల్ తో పాటు ప్రముఖుల సంతాపం..



## కేరళలో రాష్ట్ర ఆర్థిక మంత్రుల సమ్మేళనం..

### పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి

కేరళ(**అఖండ భూమి**)




## ఏపీ సీఎం చంద్రబాబుతో మంత్రి ఉత్తమ్ భేటీ..



అమరావతి (**అఖండ భూమి**)

తెలంగాణ ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఆయన భార్య ఎమ్మెల్యే పద్మావతి గురువారం అమరావతి వెళ్ళి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితో భేటీ అయ్యారు. ఇది మర్యాదపూర్వక సమావేశం మాత్రమేనని, నాల్గోసారి ఏపీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినందుకు అభినందనలు తెలిపామని మంత్రి ఉత్తమ్ ఒక ప్రకటనలో తెలిపారు. వీరిద్దరి మధ్య భేటీ సందర్భంగా ఇరు రాష్ట్రాల రాజకీయ అంశాలు చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఇటీవల కురిసిన వర్షాలు, వరదలతో రెండు తెలుగు రాష్ట్రాలకు జరిగిన నష్టాన్ని కూడా చర్చించుకున్నట్లు తెలిసింది. రెండు రాష్ట్రాల మధ్య సాగునీటి ప్రాజెక్టుల వివాదాలు, భవిష్యత్తుల పరిష్కరించుకోవాల్సిన ఆవశ్యకత తదితరాలపైనా చర్చించినట్లు సమాచారం.

# కమ్యూనిస్టు శ్రేణుల్లో తీవ్ర విషాదం..

## సీతారాం ఏచూరి కన్నుమూత

అమరావతి (**అఖండ భూమి**)

కమ్యూనిస్ట పార్టీలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యుడు సీతారాం ఏచూరి(72) కన్నుమూశారు. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఢిల్లీ ఎయిమ్స్ లో చేరి చికిత్స తీసుకున్నారు. గురువారం మధ్యాహ్నం పరిస్థితి విషమించి తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో కేవలం కమ్యూనిస్టు పార్టీ శ్రేణుల్లోనే కాకుండా.. దేశ రాజకీయాల్లో



## రైతుల భాగస్వామ్యంతో ఎంఎస్ఎంఈ పార్కులు.

# ప్రభుత్వం నుంచి తగు ప్రోత్సాహం .

### చంద్రబాబు సంచలన నిర్ణయాలు!!


అమరావతి (**అఖండ భూమి**)

ఉపాధి కల్పనలో కీలకమైన ఎంఎస్ఎంఈ ల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చి, వాటికి చేయూతను ఇస్తుందని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి తగు ప్రోత్సాహం అందిస్తే ఈ రంగం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చని సిఎం అభిప్రాయం వ్యక్తం చేశారు.

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ, ఆహార శుద్ధి పరిశ్రమల శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.

రైతుల భాగస్వామ్యంతో వారే ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసుకునేలా కసరత్తు

అనేక సవాళ్లతో దెబ్బతిన్న ఈ రంగాన్ని సరికొత్త విధానాల ద్వారా మళ్లీ గాడిన పెడతామని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఎంఎస్ఎంఈ పార్కులను త్వరతిగతిన పూర్తి చేసి వసతులు, సౌకర్యాలు కల్పించి పరిశ్రమల ఏర్పాటును వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో రైతుల భాగస్వామ్యంతో వారే ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసుకునే అంశంపై కసరత్తు చేయాలని సిఎం పేర్కొన్నారు.



# ప్రకాశం బ్యారేజీని సందర్శించిన కేంద్ర బృందం..

విజయవాడ(**అఖండ భూమి**)

ఏపీలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో భారీ నష్టం జరిగింది. గత వారం రోజుల క్రితం ఎడతెరిపి లేకుండా వర్షాలు దంచికొట్టాయి. దీంతో రెండు తెలుగు రాష్ట్రాలను వరదలు ముంచెత్తాయి. ఈ క్రమంలో విజయవాడలో వరదలు అల్లకల్లోలం సృష్టించాయి. వరద నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ



# ఆరోగ్య బీమాతో 6కోట్ల మందికి ప్రయోజనం

## 70 ఏళ్లు పైబడిన వారందకీ రూ.5 లక్షల ఉచితంగా ఆరోగ్య బీమా -ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



అమరావతి,(**అఖండ భూమి**)

70 ఏళ్లు పైబడిన వారందకీ రూ.5 లక్షల ఉచితంగా ఆరోగ్య బీమా కల్పిస్తూ కేబినెట్ ఆమోదించడాన్ని ప్రతి ఒక్కరూ స్వాగతిస్తారని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్‌ధన్ ఆరోగ్య యోజన పథకం విస్తరణతో దేశంలో ఆరుకోట్ల మంది వయోధికులకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. మొత్తంగా 4.5 కోట్ల కుటుంబాలకు గొప్ప ఊరటనిస్తుందని తెలిపారు. సామాజిక, ఆర్థిక తారతమ్యాలకు తావు లేకుండా ఉచిత ఆరోగ్య బీమా ద్వారా ప్రతి ఒక్కరికీ లబ్ధి ఇవ్వాలనే ఉదాత్తమైన పథకాన్ని ప్రవేశపెడుతున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ధన్యవాదాలు తెలిపారు.

# జగన్ చేసిన మోసం మళ్ళీ బాబు చేయొద్దు

ఏలేరు (**అఖండ భూమి**)

ఏలేరు రైతులను నిండా ముంచిందని.. వేల ఎకరాలు నీట మునిగాయి.. దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వాలేనని ఏపీ సి సి చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. ఏలేరు మరమ్మత్తుల మీద ఎవరు దృష్టి పెట్టలేదన్నారు. మరమత్తులు లేక రైతులు దారుణంగా నష్టపోయారు. ఒక్కో రైతు ఇప్పటి వరకు 30 వేల వరకు పెట్టుబడి నష్టపోయారు. పెట్టిన పెట్టుబడి మొత్తం వరదపాలు అయింది. ఈ నష్టానికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ హయాంలో ఏలేరు ఆధునీకరణ పనులు చేపట్టారు. 135 కోట్లు కూడా విడుదల చేశారని గుర్తుచేశారు.



## హరీష్ రావు అరెస్ట్..

తెలంగాణ (**అఖండ భూమి**)

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ ఎపిసోడ్ రాజకీయంగా రసవత్తరంగా మారింది. తీవ్ర ఉద్రిక్తతలకు కారణమైంది.

బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు గాజులు, చీర పంపిస్తున్నానని చేసిన వ్యాఖ్యలతో మొదలైన రగడ చిలికిచిలికి గాలివానైంది.

సైబరాబాద్ కమీషనరేట్ వద్ద ఉద్రిక్తత

నేడు అరికెపూడి గాంధీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మధ్య మొదలైన సవాళ్ల పర్వం అరికెపూడి గాంధీ పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లి రచ్చ చేసేదాకా కొనసాగింది. ఇక పాడి కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద కోడిగుడ్లు, టమాటాలతో దాడి చేసిన క్రమంలో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. దీంతో పోలీసులు అరికెపూడి గాంధీని అరెస్ట్ చేశారు. అయితే తాజాగా సైబరాబాద్ కమీషనరేట్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# కేసీఆర్ కుటుంబం సమాధానం చెప్పాలి: సీఎం రేవంత్

ఢిల్లీ (**అఖండ భూమి**)

దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో గురువారం చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలపై స్పందించారు. బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ పదవి ప్రతిపక్షానికే ఇచ్చామని, అసెంబ్లీ చివరి రోజు బీఆర్ఎస్ సభ్యుల సంఖ్యను ప్రకటించారని తెలిపారు. 38 మంది అని ప్రకటించినప్పుడు బీఆర్ఎస్ ఎందుకు అభ్యంతరం చెప్పలేదని ప్రశ్నించారు. 2019 నుంచి అక్బరుద్దీన్ ఒవైసీ పీఏసీ ఛైర్మన్‌గా ఎలా ఉంటారు? అని సీఎం రేవంత్ నిలదీశారు.



# కమ్యూనిస్టు శ్రేణుల్లో తీవ్ర విషాదం..

## సీతారాం ఏచూరి కన్నుమూత

విషాదం నెలకొంది. కాగా, 1952లో చెన్నైలో జన్మించిన సీతారాం ఏచూరి.. 1975లో తొలిసారి కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. ఆయన స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ. ఆయన పూర్తిపేరు ఏచూరి సీతారామారావు. పదో తరగతి వరకు హైదరాబాద్‌లో చదువుకున్న ఆయన.. ఢిల్లీ స్టీఫెన్స్ కాలేజీలో బీఏ ఆనర్స్ చదివారు. జేఎన్‌యూ విద్యార్థి నాయకుడిగా మూడుసార్లు ఎన్నికయ్యారు. 1985లో కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 1999లో పొలిట్‌బ్యూరోలో చోటుదక్కించుకున్నారు. 2005లో తొలిసారి బెంగాల్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 2015, 2018, 2022లో మూడుసార్లు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. గత నెల 17వ తేదీన ఊపిరితిత్తుల సమస్యతో ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేరారు. ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన వైద్యులు ఆయనను ఐసీయూకి తరలించారు. నిపుణులైన వైద్య బృందంతో ట్రీట్‌మెంట్ అందించారు. దాదాపు రెండు వారాలకు పైగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నా ఆయన పరిస్థితి విషమించడంతో వెంటిలేటర్‌పై చికిత్స అందించారు. చివరకు ఇవాళ మధ్యాహ్నం పరిస్థితి విషమించి కన్నుమూశారు.

## రైతుల భాగస్వామ్యంతో ఎంఎస్ఎంఈ పార్కులు.

# ప్రభుత్వం నుంచి తగు ప్రోత్సాహం .

### చంద్రబాబు సంచలన నిర్ణయాలు!!

ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటులోను రైతుల భాగస్వామ్యం

భూములు కలిగిన రైతులు, ప్రైవేటు భాగస్వామ్యంతో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల కోసం పార్క్ లు ఏర్పాటుచేసుకునే విధానాన్ని అమల్లోకి తేవాలని సీఎం చంద్రబాబు సూచించారు. రాజధానిలో ఎలాగైతే రైతు భాగస్వామ్యంతో వారికి లబ్ది చేకూర్చామో...అదే తరహా విధానాన్ని ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటులోను అవలంబించాలన్నారు. పూణె వంటి చోట్ల ఇలాంటి విధానం అమల్లో ఉందని అధికారులు పేర్కొన్నారు. దీంతో ఈ విధానాలను పరిశీలించి రాష్ట్రంలో మెరుగ్గా అమలు చేయాలన్నారు చంద్రబాబు.

పరిశ్రమలకు సులభంగా అనుమతులు

పరిశ్రమల ఏర్పాటులో అర్థంలేని నిబంధనలు తొలగించాలని, సులభంగా అనుమతులు ఇవ్వాలని సిఎం అదేశించారు. అంతేకాదు ఆటోమేటిక్ గా అనుమతులు పొందే విధానాన్ని అమల్లోకి తేవాలన్నారు. ప్యాకింగ్, డిజిటల్ కామర్స్, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తే చిన్న పరిశ్రమల ఉత్పత్తులకు డిమాండ్ లభిస్తుందని అన్నారు. డ్వాక్రా సంఘాల వంటి వాటిని ఎంఎస్ఎంఇలతో అనుసంధానం చేయాలన్నారు.

నిర్మాణంలో ఉన్న 7 క్లస్టర్ లను పూర్తి చెయ్యాలి

. ఆటోనగర్లను మోడ్రనైజేషన్ చేయాలని, ఎలక్ట్రిక్ వెహికిల్స్ కు సర్వీస్ అందించే విధంగా నైపుణ్యం పెంచాలని సిఎం అన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 7 క్లస్టర్ లను పూర్తి చెయ్యాలన్నారు. ఎంఎస్ఎంఈకి క్రెడిట్ గ్యారెంటీకి రూ. 100 కోట్లు కేటాయిస్తామని సిఎం తెలిపారు. విశ్వకర్మవంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా వ్యాపారులకు రుణాలు, ప్రోత్సాహకాలు, ట్రైనింగ్ అందేలా చూడాలని అన్నారు.

ఆహార శుద్ది పరిశ్రమకు రాష్ట్రంలో అపార అవకాశాలు

రాష్ట్రంలో ఆహారశుద్ధి రంగంపై సిఎం సమీక్ష చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ కు రాష్ట్రంలో అపార అవకాశాలు, అనువైన పరిస్థితులు ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. హార్టికల్చర్, ఆక్వా కల్చర్ ఉత్తత్తులకు...ఆహార శుద్ధి పరిశ్రమ ద్వారా ఆదాయాలు పెరుగుతాయని సిఎం అన్నారు. రైతులు తాము పండించే పంటలకు వాళ్లే వాల్యూ ఎడిషన్ ఇచ్చుకునే పరిస్థితి కల్పించే విధంగా పాలసీ తీసుకురావాలని సిఎం అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ఎంఎస్ఎంఈలతో అనుసంధానం చేసి గ్రామాల్లో ప్రోత్సాహం ఇచ్చే విధంగా విధానాలు తీసుకురావాలని సూచించారు.

# కేసీఆర్ కుటుంబం సమాధానం చెప్పాలి: సీఎం రేవంత్

కాంగ్రెస్ ప్రతిపక్షంగా ఉంటే ఎంఐఎంకు పీఏసీ ఛైర్మన్ ఎలా ఇచ్చారు? అని సీఎం ప్రశ్నించారు. బతకడానికి వచ్చినోళ్ల ఓట్లు కావాలి కానీ, వాళ్లకు టికెట్లు ఇవ్వొద్దా? అని అడిగారు. బతకడానికి వచ్చినోళ్లు అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికాదని హితవు పలికారు. కౌశిక్‌రెడ్డి మాటలపై కేసీఆర్ కుటుంబం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కౌశిక్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలన్నారు. పార్టీ ఫిరాయింపులపై చట్టం కఠినంగా ఉంటే మంచిదేన్నారు. ముఖ్యమంత్రి కోర్టుల నిర్ణయాలు తమకే మేలు చేస్తాయని పేర్కొన్నారు. తమ ఎమ్మెల్యేలు చేజారకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం బలంగానే ఉంటుందని రేవంత్ రెడ్డి అన్నారు. కాగా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. గురువారం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కలిశారు. రాష్ట్ర రాజకీయాలు, మంత్రివర్గ విస్తరణ వంటి పలు అంశాలపై చర్చించారు. వర్షాలు-వరదలపైనా మాట్లాడుకున్నట్లు తెలిసింది. మరోవైపు కేసీ వేణుగోపాల్‌తో భేటీ అనంతరం రేవంత్ రెడ్డి కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీకానున్నారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలో వర్షాలు, వరదల పరిస్థితిని అమిత్ షాకు వివరించనున్నారు రేవంత్. రాష్ట్రంలో వరద నష్టం వివరాలను హోంమంత్రికి వివరించి కేంద్రం సాయం కోరే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇక అమిత్ షాతో భేటీ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలవనున్నారు. మంత్రివర్గ విస్తరణపై వీరితో చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం

# ఏచూరి మృతికి ప్రధాని మోదీ, రాహుల్ తో పాటు ప్రముఖుల సంతాపం..

ఢిల్లీ **(అఖండ భూమి)**

సీతారాం ఏచూరి మృతి పట్ల ప్రధాని మోదీతో పాటు రాహుల్ గాంధీ, తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. ఏచూరి సమర్థవంతమైన పార్లమెంటేరియన్‌గా కూడా ముద్ర వేశారని ప్రధాని కొనియాడారు. మంచి మిత్రుడిని కోల్పోయానని రాహుల్ గాంధీ భావోద్వేగానికి గురయ్యారు. జాతీయ స్థాయికి ఎదిగిన అతికొద్ది మంది తెలుగువారిలో ఏచూరి గారి ప్రస్థానం ప్రత్యేకమైనదని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అతను భారతదేశ రాజకీయాల్లో అత్యంత గౌరవనీయమైన గొంతుకలలో ఒకరని చంద్రబాబు అన్నారు.

# కేరళలో రాష్ట్ర ఆర్థిక మంత్రుల సమ్మేళనం..

### పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి

16వ ఆర్థిక సంఘం రాష్ట్ర ఆర్థిక మంత్రుల సమ్మేళనంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. రాష్ట్రాలకు న్యాయమైన వాటాలో నిధులు అందడం లేదని దీర్ఘకాలంగా వస్తున్న డిమాండ్ల నేపథ్యంలో దక్షిణాది రాష్ట్రాలతో పాటు పంజాబ్ అభిప్రాయాలను కూడా తెలుసుకునేందుకు కేరళ రాజధాని తిరువనంతపురం లో గురువారం కాంక్లేవ్ నిర్వహించారు. కేరళ సీఎం అధ్యక్షతన తమిళనాడు, కర్ణాటక, కేరళ, పంజాబ్, రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరయ్యారు. రాష్ట్రాలు వసూలు చేసి కేంద్రానికి అందిస్తున్న పన్నుల ఆదాయంలో తిరిగి రాష్ట్రాలకు 41 శాతం మాత్రమే అందుతున్నదని, దీన్ని కనీసంగా 50 శాతానికి పెంచాలని పలు రాష్ట్రాలు 16వ ఫైనాన్స్ కమిషన్‌కు నివేదించాయి. అన్ని రాష్ట్రాల అభిప్రాయాలను 16వ ఫైనాన్స్ కమిషన్ సేకరిస్తున్నందున న్యాయమైన వాటకోసం ఒత్తిడి పెంచేలా పలు రాష్ట్రాలు ఈ కాంక్లేవ్‌లో పాల్గొన్నాయి.

# ప్రకాశం బ్యారేజీని సందర్శించిన కేంద్ర బృందం..

క్రమంలో ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరిగింది. అయితే ఈ వరదలతో ప్రకాశం బ్యారేజీ వద్ద వరద నీరు ఉధృతంగా ప్రవహించింది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రకాశం బ్యారేజీని కేంద్ర బృందం సందర్శించింది. ఇటీవల కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఏపీ, తెలంగాణల్లో ఏరియల్ సర్వే నిర్వహించిన సంగతి తెలిసిందే. నేడు(గురువారం) కేంద్ర బృందం బ్యారేజీని పరిశీలించింది. బ్యారేజ్ నీటి ప్రవాహం తదితర విషయాలను జలవనరుల శాఖ అధికారులు కేంద్ర బృందానికి వెల్లడించారు. ఈ క్రమంలో ఏ ఎస్ సి ఈ ఎస్ సి వెంకటేశ్వర్లు దీనికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఈ నెల 1వ తేదీన రికార్డ్ స్థాయిలో 11.43 లక్షల క్యూసెక్కుల వరద వచ్చిందని తెలిపారు. అంతేకాదు పరుగులు పెడుతున్న కృష్ణా నది పరీవాహక ప్రాంతంలో పరిస్థితుల గురించి, ముంపునకు సంబంధించిన వివరాలను తెలిపారు. ధవళేశ్వరం వద్ద ప్రస్తుతం రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. దీంతో సముద్రంలోకి 15.24 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కోనసీమలో లంక గ్రామాలు ఇంకా ముంపులోనే ఉన్నాయని సమాచారం.

# జగన్ చేసిన మోసం మళ్ళీ బాబు చేయొద్దు

వైఎస్ఆర్ చనిపోయాక ఏలేరు ఆధునీకరణ పై ఎవరు దృష్టి పెట్టలేదన్నారు. ఇప్పుడు బాబు జగన్ తప్పిదమే అంటున్నాడు.. జగన్ బాబు తప్పిదం అంటున్నారు.. బాబు హయాంలో ఆధునీకరణ పనులు ఎందుకు చేయలేదు.? అని ప్రశ్నించారు. గత 10 ఏళ్లుగా ఏలేరు ఆధునీకరణపై ఇద్దరికీ పట్టింపు లేదన్నారు. జగన్ హయాంలో ప్రాజెక్టులను గాలికి వదిలేశారన్నారు. తట్టెడు మట్టి కూడా తీయలేదని.. డ్యాం లు కొట్టుకుపోతున్నా జగన్ కి పట్టింపు లేకుండే.. నిర్లక్ష్యం ఫలితం రాష్ట్ర వ్యాప్తంగా 6 లక్షల ఎకరాలు నష్టం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు ఎకరాకు 10 వేల పరిహారం ఇస్త అన్నారు. రూ.10 వేలు ఇస్తే ఏ మూలకు చాలుతుందో చెప్పాలి. కనీసం ఎకరాకు రూ.25 వేల పరిహారం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. జగన్ హయాంలో ఎకరాకు 4 వేల పరిహారం అని మోసం చేశాడని.. జగన్ చేసిన మోసం మళ్ళీ బాబు చేయొద్దు అని సూచించారు. రాష్ట్రంలో జరిగిన నష్టంపై వెంటనే పరిహారం ఇవ్వండని.. ఎన్డీయే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్డీయే ప్రభుత్వానికి రాష్ట్రం అంటే చిన్న చూపు.. కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వలేదన్నారు

# హరీష్ రావు అరెస్ట్..

పోలీసులతో దురుసుగా ప్రవర్తించిన పాడి కౌశిక్ రెడ్డి**(అఖండ భూమి)**

అయితే తన ఇంటి పైన దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలని వారిపైన హత్యాయత్నం కేసు నమోదు చేయాలని పాడికౌశిక్ రెడ్డి సిపి ఆఫీస్ వద్దకు వెళ్లి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఎమ్మెల్యే హరీష్ రావు కూడా పాడి కౌశిక్ రెడ్డి తో పాటు సిపి ఆఫీసుకు వెళ్లారు. పాడి కౌశిక్ రెడ్డి తనపై దాడి చేసిన వారి పైన హత్యాయత్నం కేసు పెట్టి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ పోలీసులతో దురుసుగా ప్రవర్తించారు.

హరీష్ రావు అరెస్ట్

అడ్డుకోబోయిన పోలీసులపైకి వేలెత్తి చూపిస్తూ జాగ్రత్త అంటూ హెచ్చరించారు. హరీష్ రావు పాడి కౌశిక్ రెడ్డిని సముదాయించి పక్కకు పంపించినప్పటికీ అక్కడ ఉద్రిక్త వాతావరణం కొనసాగింది. అయితే హరీష్ రావు అరికెపూడి గాంధీ మీద ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఎఫ్ఐఆర్ కాపీ ఇచ్చేవరకు అక్కడే ఉంటామని, అరెస్టు చేయకుంటే మాత్రం కోర్టుకు వెళతామని హెచ్చరించారు. సిపి ఆఫీసు వద్ద ఆందోళన చేస్తున్న క్రమంలో పోలీసులు హరీష్ రావును అరెస్ట్ చేశారు.

హరీష్ రావు తో పాటు పాడి కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ నేతల అరెస్ట్

అయినప్పటికీ వారు అక్కడే బైఠాయించడంతో హరీష్ రావు, పాడి కౌశిక్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. సబితా ఇంద్రా రెడ్డి , గంగుల కమలాకర్ , ప్రశాంత్ రెడ్డి , పల్లా రాజేశ్వర్ రెడ్డి, తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బలవంతంగా వారిని పోలీసు వాహనాలలో ఎక్కించి శంషాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## అరెకపూడి గాంధీ, ఆయన అనుచరులపై కేసు నమోదు

తెలంగాణ

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి ఘటనలో అరెస్టయిన ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ అరెకపూడి గాంధీ స్టేషన్ బెయిల్ పై నార్సింగ్ పోలీస్ స్టేషన్ నుంచి విడుదలయ్యారు.

రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కాలే యాదయ్య, ప్రకాశ్ గౌడ్ తదితరులు ఈ సందర్భంగా అరికెపూడి గాంధీకి సంఘీభావం తెలిపారు.



పోలీసులు ఇచ్చిన 41 నోటీసుకు వివరణ ఇచ్చినట్లు అరికెపూడి గాంధీ తెలిపారు. తనను ఆహ్వానిస్తేనే కౌశిక్ రెడ్డి నివాసానికి వెళ్లానని.. కానీ, తమపై దాడి చేశారని తెలిపారు. కౌశిక్ భార్య విల్లాపై నుంచి పూలకుండీ, మొక్కలు తమ కార్యకర్తలపై విసిరేశారని చెప్పారు. తనను 40 మంది అడ్డుకున్నారన్నారు.ప్రాంతీయ విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నించారని కౌశిక్ రెడ్డిపై మండిపడ్డారు.

కౌశిక్ రెడ్డి.. తనను ఆంధ్రావాడు అన్నారని అరికెపూడి గాంధీ తెలిపారు. అదే బీఆర్ఎస్ విధానమైతే ఆ పార్టీ నాయకత్వం తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కౌశిక్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. లేకపోతే పార్టీ అధినేత కేసీఆర్.. కౌశిక్ రెడ్డిని సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తాము కూడా కౌశిక్ రెడ్డిపై ఫిర్యాదు చేశామని తెలిపారు.

అరికపూడి గాంధీపై కేసు నమోదు

అరికపూడి గాంధీ ఇంటికి వెళ్లి బీఆర్ఎస్ కండువా కప్పుతానని కౌశిక్ రెడ్డి వ్యాఖ్యానించడంతో ఈ వివాదం మొదలైంది. కౌశిక్ రెడ్డి అన్న మాట ప్రకారం.. గాంధీ ఇంటికి వెళ్లకపోవడంతో.. ఆయనే తన అనుచరులను వెంటపెట్టుకుని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ ఇంటికి వెళ్లారు. దీంతో కొండాపూర్‌లోని కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద ఉద్రిక్తత ఏర్పడింది. కొంతమంది అరెకపూడి అనుచరులు కౌశిక్ రెడ్డి ఇంటి గేటు ఎక్కి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. కోడిగుడ్లతో కౌశిక్, అరికపూడి అనుచరులు దాడులు చేసుకున్నారు.

కాగా, ఈ ఘటనను సుమోటో కేసుగా తీసుకున్న గచ్చిబౌలి పోలీసులు.. అరికపూడి గాంధీ, ఆయన అనుచరులపై బీఎన్ఎస్ చట్టంలోని 11 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఏ1గా అరెకపూడి గాంధీతోపాటు 15 మంది అనుచరులపై సెక్షన్లు 189, 191(2), 191(3), 61,132, 329, 333, 324(4), 324(5), 351(2), రెడ్ విత్ 190 బీఎన్ఎస్ కింద కేసులు నమోదు చేశారు. గచ్చిబౌలి ఎస్ఐ మహేష్ కుమార్ ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశారు.

# ఏపీలో మరో ఎన్నికల సంగ్రామం- షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ..!

అమరావతి **(అఖండ భూమి)**

ఏపీలో సార్వత్రిక ఎన్నికల తర్వాత మరో ఎన్నికల సంగ్రామానికి తెర లేచింది. రాష్ట్రవ్యాప్తంగా ఏడు ఉమ్మడి జిల్లాల పరిధిలో ఎన్నికలకు వీలుగా ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది.

ఇందులో భాగంగా త్వరలో ఆయా నియోజకవర్గాల పరిధిలో విడివిడిగా ఎన్నికల నోటిఫికేషన్లు విడుదల కాబోతున్నాయి. దీంతో ఈసారి ఎన్నికల్లో అధికార కూటమికీ, విపక్ష వైసీపీకి మధ్య గట్టి పోటీ నెలకొంటుందని భావిస్తున్నారు. రాష్ట్రంలోని శాసనమండలిలో ప్రస్తుతం మూడు పట్టభద్రుల స్థానాలు ఖాళీగా ఉన్నాయి. వీటిలో కృష్ణ -గుంటూరు, గోదావరి జిల్లాలు, విజయనగరం- శ్రీకాకుళం- విశాఖ జిల్లాల స్థానాలు ఉన్నాయి.

# వైభవంగా గణేశుని నిమజ్జనం

## నిమజ్జనానికి వెళ్తున్న గణేశుని విగ్రహాలు



యర్రగొండపాలెం **(అఖండ భూమి)**
ఐదు రోజులుగా పూజలందుకున్న వినాయకుని విశేష పూజలు అంగరంగ వైభవంగా జరిపారు. ఎర్రగొండపాలెం ఆర్ అండ్ బి బంగ్లా లో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం గురువారం నిమజ్జనానికి పట్టణం మొత్తం ఊరేగింపులతో టపాసులు పేల్చుతూ, రంగులు చల్లుకుంటూ డ్యాన్సులు వేస్తూ అక్కడి కాలనీ ప్రజలంతా ఊరేగిస్తూ పూజలు చేసుకుంటూ నిమజ్జనానికి బయలుదేరుతున్నారు. యువత ఉత్సాహంగా నిమజ్జనంలో పాల్గొన్నారు. భక్తులందరికీ భోజనాలు ఏర్పాటు అన్నదానం చేశారు. లడ్డు, పెన్ను , వేలం పాట వేశారు . లడ్డు పాటలో లడ్డు దక్కించుకున్న వారిని ఘనంగా సత్కరించారు .అంతేకాకుండా బుధవారం నాడు పలు గణేశుని విగ్రహాలు ఊరేగింపులతో నిమజ్జనానికి తీసుకువెళ్లారు, ఎస్ టి కాలనీ వినాయక విగ్రహం, వినుకొండ రోడ్డులో గల విగ్రహం, అమ్మవారి శాల వీధిలో విగ్రహం ఊరేగింపులతో నిమజ్జనానికి బయలుదేరాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ప్రత్యేకంగా బందోబస్తు చేశారు.ఈ కార్యాక్రమంలో కమిటీ సభ్యులు ఆర్ అండ్ బి బంగ్లా సుబ్బయ్య, నరేంద్ర, ఉలవ ప్రవీణ్ నాయుడు, వంట మాస్టర్ నరసయ్య కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్జున్ రెడ్డిని పరామర్శించిన బిజెపి నేతలు

## మండల పార్టీ అధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**
డెంగ్యూ బారిన పడి అనారోగ్యానికి గురై కంటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు పొంది డిశ్చార్జ్ అయిన సామాజిక సేవకుడు అర్జున్ రెడ్డిని మండల బిజెపి నేతలు గురువారం ఆయన స్వగృహంలో పరామర్శించారు. ఈ సందర్భంగా మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు మురుకుర్తి అప్పలరాజు మాట్లాడుతూ త్వరగా గతిన అర్జున్ రెడ్డి కోలుకొని ప్రజాసేవకే అంకితం అవ్వాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా టెలికాం అడ్వైజర్ కమిటీ సభ్యులు అరిమిల రాజు జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు రీముల చంద్ర రావు పాల్గొన్నారు



# టిడిపి జాతీయ ఉపాధ్యక్షుడును కలసిన శ్యామల వరలక్ష్మి

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**
తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు వి మాధవ నాయుడును హైదరాబాద్ ఫిలిం క్లబ్లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని మండల టిడిపి నేత అల్లూరి సీతారామరాజు జాతీయ యువజన మహిళా అధ్యక్షురాలు శ్యామల వరలక్ష్మి తెలియజేశారు. ఈ సందర్భంగా మాధవ నాయుడుకు స్వతంత్ర సమరయోధులు అయిన అల్లూరి సీతారామరాజు, గాం గంటందొర,గాంమల్లు దొర, జ్ఞాపికను అందించారు ఈ సందర్భంగా మన్యంలో తెలుగుదేశం పార్టీ పరిస్థితులపై ఆయనకు వివరించడం జరిగిందని ఈ సందర్భంగా శ్యామల వరలక్ష్మి తెలియజేశారు




# వీలుపర్తిలో ఘనంగా పౌష్టికాహార మాసోత్సవాలు

## పాల్గొన్న ఎంపిడిఓ, పలువురు అధికారులు,నాయకులు

వేపాడ **(అఖండ భూమి)**



మండలంలోని వీలుపర్తి గ్రామ పంచాయితీ పరిధిలోని ఐదు అంగన్వాడీ కేంద్రాలకు చెందిన కార్యకర్తలు గురువారం వెల్దాం అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. వేపాడ సెక్టార్ సూపర్వైజర్ కామేశ్వరి పర్యవేక్షణలో జరిగిన ఈ పౌష్టికాహార మాసోత్సవంలో ఎంపిడిఓ పట్నాయక్ తో పాటు గ్రామ సర్పంచ్ శానాపతి లీలా అప్పారావు, గోకేడ నాగ భూషణం,ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ దేవి, రీసర్వే డిటి ఆర్జున్, సీహెచ్ ఓ ఆంజనేయులు, ఏపీసీఎన్ ఎఫ్ సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార ప్రదర్శన, పలు రకాల కూరగాయల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఎంపిడిఓ పట్నాయక్ ఈ సందర్భంగా పౌష్టికాహార మాసోత్సవాల విశిష్టతను హాజరైన తల్లులు, బాలింతలు, గర్భిణీలకు విపులంగా వివరించారు.

# వైద్యం పొందేందుకు బాలింత బాధలు వర్ణనాతీతం !

## జెసిబి తో వాగు దాటించిన కుటుంబ సభ్యులు

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**
ఆ గిరిజన మహిళలకు పురిటి నొప్పులు కొన్నా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు పొందేందుకు బాలింత అనేక ప్రయాసలకు గురైంది. కొయ్యూరు మండలం చింతవానిపాలెం గ్రామానికి చెందిన గిరిజన మహిళ చెదల రాజకుమారి తన అమ్మమ్మ అక్కయ్యమ్మ స్వగ్రామమైన బట్టపనుకుల కు ఇంటికి వచ్చింది. అయితే బాలింత కావడంతో కృష్ణ దేవి పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు పొందేందుకు అష్ట కష్టాలు పడాల్సి వచ్చింది. తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాలు నేపథ్యంలో పి మాకవరం గ్రామ సమీపంలో ఉన్న కొండవాగుపై జాతీయ రహదారి నిర్మాణ సంస్థ ఏర్పాటు చేసిన తాత్కాలిక వంతెన కొట్టకు పోవడంతో అమె ఎటువంటి వైద్య సేవలు పొందేందుకు వీలు లేకుండా పోయింది. ఆ గిరిజన మహిళకు వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది బట్ట పనుకుల గ్రామానికి వెళ్ళడానికి అవకాశం లేకుండా పోయింది. దీంతో ఎలాగైనా గురువారం కృష్ణదేవపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలింతకువైద్య సేవలు అందించాలనే నిర్ణయంతో వైద్య సిబ్బంది జాతీయ రహదారి నిర్మాణ సంస్థ జెసిపి సహకారంతో కొండవాగు దాటించి ఆసుపత్రికి తరలించి వైద్య సేవలో అందించారు.

హైవే నిర్మాణ సంస్థ నిర్లక్ష్యమే తమకు ఇన్ని కష్టాలు.....

నాలుగు అంతర్ జిల్లాలను కలుపుతూ నిర్మిస్తున్న జాతీయ రహదారి నిర్మాణ సంస్థ నిర్లక్ష్యం కారణంగానే రహదారి పనులు నత్త నడకగా జరుగుతున్నాయని దాంతో తామంతా కష్టాలు పడవలసి వస్తుందని నడింపాలెం ,బట్ట పనుకుల, వెలగల పాలెం, శరబన్నపాలెం, తో పాటు వివిధ పంచాయతీలు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వర్షాలు కురిసినప్పుడల్లా రామరాజుపాలెం, పి.మాకవరం తాత్కాలిక వంతెనలు కొట్టుకుపోవడంతో రాకపోకలకు తీవ్ర కష్టాలు పడాల్సి వస్తుందని వారు అన్నారు .ఇదే విధంగా గతంలో కురిసిన వర్షాల కారణంగా వంతెన కొట్టుకుపోవడంతో శరభన్నపాలెం గ్రామానికి చెందిన రీముల జయవర్ధన్ అనే యువకుడు వరద ఉధృతికి కాలువలో కొట్టుకుపోయి మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. అదేవిధంగా వైద్య సేవలు పొందేందుకు అనేకమంది మహిళలు కూడా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని పలువురు వాపోయారు. ప్రస్తుతం





కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో అధికారులు రెండు రోజులు పాఠశాలలు కు ఒక సెలవు ఇవ్వడంతో ఊపిరి పీల్చుకున్న ఉపాధ్యాయులు బుధవారం గురువారం విధులకు వెళ్లలేని పరిస్థితి వారికి నెలకొంది. నేడు బాలింత వైద్య సేవలు పొందేందుకు కూడా అనేక కష్టాలు పడాల్సి వచ్చింది. ఇప్పటికైనా జాతీయ రహదారి నిర్మాణ సంస్థ త్వరితగతిన వంతెనలు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఈ ప్రాంత ప్రజానీకం కోరుతున్నారు

# వీలుపర్తిలో జనరంజకంగా గ్రామ సందర్శన కార్యక్రమం

## సచివాలయం వద్ద మొక్కలు నాటిన అధికారులు

## అధికారుల దృష్టికి పలు గ్రామ సమస్యలు


వేపాడ **(అఖండ భూమి)**
మండలంలోని వీలుపర్తి పంచాయతీలో గురువారం గ్రామ సందర్శన కార్యక్రమం జనరంజకంగా నిర్వహించారు.పంచాయతీలోని ఏడు శివారు గ్రామాలలో అదికారులు సందర్శించగా ఆయా గ్రామాల నాయకులు ప్రజలు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు. ఎంపిడిఓ పట్నాయక్ సారథ్యంలో జరిగిన గ్రామ సందర్శన కార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామ సర్పంచ్ శానాపతి లీలా అప్పారావు, గోకేడ నాగభూషణం, గ్రామ సందర్శన అధికారుల బృందం సచివాలయం భవనం వద్ద రెండు మొక్కలు నాటారు. ఈ నెల 17న జరగబోయే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో భాగంగా వేపాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆద్వర్యంలో గోడ పత్రికను ఆవిష్కరించారు.అనంతరం ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని ఎంపిడిఓ బృందం సందర్శించారు. ప్రకృతి వ్యవసాయంలో ఉపయోగిస్తున్న కషాయాన్ని ఏ విధంగా తయారు చేస్తున్నది, ఎలా ఉపయోగిస్తున్నది చినదుంగాడ గ్రామంలో రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి జగదీశ్వరరావు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ దేవి, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అధికారి చప్ప సూరిబాబు, ఏఓ సీబీ యశ్వంతరావు, ప్రకృతి వ్యవసాయం ఎంఎంటి ఎల్ పైలా వసంత,సిబ్బంది రాము, సరోజిని, ఎంఎల్ హెచ్ పి స్వాతీ, ఏఎన్ ఎం, ఆశా కార్యకర్తలు, వీఆర్వో మిరియాల ఈశ్వరరావు, వీఆర్యేలు రాము తదితరులు పాల్గొన్నారు.





# ఆటల పోటీల కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, ఎంపీ గంటి హరీష్ మాధవ్..

ఐ. పోలవరం **(అఖండ భూమి)**
స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఆటల పోటీలు 12వ తేదీన ఐ. పోలవరం మండలం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ జి. వేమవరం నందు ఆటలు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ ఆటల పోటీలకు ప్రారంభోత్సవానికి స్థానిక శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు, అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ బాలయోగి విచ్చేశారు. వీరికి గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ, మదర్ దేరిస్సా, సరస్వతి దేవి విగ్రహాలకు పూలమాల అలంకరణ చేశారు.



తరువాత జరిగిన బహిరంగ సభకు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సలాది వెంకట నారాయణ అధ్యక్షతన ఈయన మాట్లాడుతూ ఓఎన్జిసి బిల్డింగ్ పాడైందని, గ్రౌండ్ మెరక చేయాలని, గేట్ ఏర్పాటు చేసి మా పాఠశాలకు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సెంటర్ ఏర్పాటు చేయుటకు కృషి జరపాలని , కంప్లీట్ కానీ అదనపు తరగతి భవనాలను వెంటనే పూర్తి చేయాలని కోరారు. దీనికి స్థానిక శాసనసభ్యులు సుబ్బరాజు మాట్లాడుతూ మీరు అడిగిన అసంపూర్తిగా కంప్లీట్ కానీ అదనపు తరగతులను, ఓఎన్జిసి బిల్డింగు నిర్మాణానికి, గ్రౌండ్ మెరక చేయడానికి గేట్ ఏర్పాటు చేయడానికి నా వంతు నేను కృషి చేస్తానని తెలియజేశారు.





అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ బాలయోగి మాట్లాడుతూ నాన్నగారు చదువుకున్న స్కూల్ అని వీటి అవసరాలను తీర్చడం నా బాధ్యతని తెలియజేశారు. వెంటనే కంప్లీట్ కానీ అదనపు తరగతులను నా ఎంపీ గ్రాంట్ లో వెంటనే పూర్తి చేస్తానని ఎస్టిమేషన్ వేసి వెంటనే పంపించాలని ఈ స్కూల్ బాగోగులు చూచుట నా బాధ్యతని ఈ మండలంలో నాన్నగారు తిరిగిన నేలని దీనిని కచ్చితంగా అభివృద్ధి పథంలో నడిపించుటలో నా పాత్ర కీలకంగా ఉంటుందని తెలియజేసి జిఎంసి బాలయోగి చిత్రపటాన్ని పాఠశాలకు బహుకరించారు.

తరువాత కోకో వాలీబాల్ కబడ్డీ షటిల్ బ్యాడ్మింటన్ చెస్ కోర్టులను బుచ్చిబాబు, హరీష్ మాధుర్ ప్రారంభించారు. షటిల్ బ్యాడ్మింటన్ వాలీబాల్ ఆడి పిల్లలను ఉత్సాహపరిచారు. చిన్ననాటి ఆటలను గుర్తుకు తెచ్చుకుని ఆనందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నల్లా సుదర్శన్ రావు, గుత్తినదీవి సర్పంచ్ లంకలపల్లి బుల్లియ్య, రాయపురెడ్డి నీలకంతేశ్వరరావు, దాట్ల పృధ్విరాజు, గుత్తుల సాయి, చిల్లా జగదీశ్వర్, సాకా సీతా దేవి, పెంట రవి, ఎంపీటీసీ సభ్యులు లంకలపల్లి దుర్గారాణి, జమ్మి, చోడిశెట్టి జ్యోతి నాయుడు, హైస్కూల్ చైర్మన్ బసవా అప్పారావు, ఎంఈఓ తిరుమల రావు, చోడిశెట్టి బ్రహ్మానందం, కొండమూరు విజయబాబు, మద్దింశెట్టి పురుషోత్తం, ఎలిపే నాగజ్యోతి, కర్నెడి భైరవ స్వామి, గాలి అనంతలక్ష్మి,11 హైస్కూల్ ల నుండి పీడీలు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా సెక్రటరీ అడబాల విజయ శ్రీనివాసరావు, కొండేపూడి ఈశ్వర్ రావు, జి. వేమవరం పిఈటి రాంప్రసాద్, పిడి కళావతి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బల్లంకి ఫీడర్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సురేష్ బాబు.**

వేపాడ **(అఖండ భూమి)**
మండల కేంద్రం వేపాడ విద్యుత్ ఉపకేంద్రంలో బల్లంకి లీడర్ 11కే.వీ మరమ్మత్తుల నిర్వహణలో భాగంగా శుక్రవారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సురేష్ బాబు తెలిపారు. ఈ విషయాన్ని బల్లంకి ఫీడర్ పరిధిలో గలనీలకంఠ రాజపురం,పెద గుడిపాల,భర్తవాని పాలెం, బక్కు నాయుడుపేట, రాయుడుపేట,చిన గుడిపాల,నల్లబిల్లి, సంజీవమెట్ట,సంజీవపురం, తదితర గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, ఈ విషయాన్ని గమనించి విద్యుత్ ఉద్యోగులకు వినియోగదారులు సహకరించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబు

# పోలవరం ప్రాజెక్టు సర్వేను అడ్డుకున్న దబ్బిరాజుపేట రైతులు

**డిజైన్ మార్చాలని పోరాట కమిటీ నేత వైఆర్కే డిమాండ్**

వేపాడ **(అఖండ భూమి)**
మండలంలోని దబ్బిరాజుపేట గ్రామంలోకి పోలవరం ప్రాజెక్టు సర్వే చేసేందుకు వచ్చిన అధికారులను భూనిర్వాసితులైన రైతులు గురువారం అడ్డుకున్నారు. సర్వే చేస్తే ఒప్పుకునేది లేదని రైతులకు న్యాయం చేసిన తర్వాతే సర్వే చేయాలని కోరారు. ఈ సందర్బంగా పోరాట కమిటీ జిల్లా నాయకుడు ఏడువాక రామకృష్ణ మాట్లడుతూ పోలవరం కాలువ డిజైన్ మారిస్తేనే సర్వే చేసేందుకు అంగీకరిస్తామన్నారు. దాంతో పోలవరం కాలువ సర్వే అదికారులు చేసేది లేక వెనుదిరిగారు. ఈ సందర్బంగా పోరాట కమిటీ కన్వీనర్ చల్లా జగన్ స్థానిక విలేఖరులతో మాట్లడుతూ డిజైన్ మార్చే వరకూ ఎట్టి పరిస్థితుల్లోనూ సర్వే జరగనీయమని,భూములు కోల్పోతున్న ఎనిమిది మండలాల్లోని 58గ్రామ కమిటీలు, నిర్వాసితులు పోరాటానికి సిద్ధంగా ఉండాలని చల్లా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏడువాక అప్పల నాయుడు, శానాపతి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# అల్లం నూకరాజు పార్టీకి ,ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి

**సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి "పొట్టిక సత్యనారాయణ"**



అల్లూరు జిల్లా **(అఖండ భూమి)**
కుమ్మికమాజీ సర్పంచ్ అల్లం నూకరాజు కమ్యూనిస్టు పార్టీకి ప్రజలకు చేసిన సేవలు మరుగు లేనివని భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరు జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం మండలంలో కర్ణికపాలెం గ్రామంలో మొదటి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పొట్టిక సత్యనారాయణ అల్లం నూకరాజు ఆశయాలను కొనసాగిస్తామని ఆయన పార్టీకి చేసిన సేవలను కొనియాడారు అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రస్తుతం తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాలు నేపథ్యంలో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని గిరిజన ప్రాంతంలో కొండ చరియలు విరిగిపడి అమృత చెందిన కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలన్నారు ముఖ్యంగా మన్యంలో రహదారులన్నింటిని పునర్ నిర్మించాలని గిరిజన ప్రాంతాల్లో నెలకొన్న అనేక సమస్యలను పరిష్కరించాలన్నారు ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు నాయకులు కుడుముల రాజబాబు నజీ సర్పంచ్ గుమ్మ రాంబాబు , వియ్యపు నానాజీ,పోట్టుకూరి దార మల్లేష్ శ్రీధర్ నాగరాజు కమటం చల్లారావు పోడుగు లక్ష్మణరావు చొక్కాకుల ఎర్రన్న గంగరాజు అల్లం గౌరేష్ దర్శి అల్లం పైడితల్లి అల్లం నూక నాయుడు గణేష్ తదితరులు పాల్గొన్నారు

# త్రిపురాంతకంలో పేరుకే ఏటీఎంలు

త్రిపురాంతకం **(అఖండ భూమి)**
ప్రజలకు సౌలభ్యంగా ఉండాల్సిన బ్యాంకు ఏటీఎంలు 10 రోజులు పని చేస్తే నెలలకొద్దీ రిపేర్ లో ఉంటున్నాయితప్ప ప్రజలకు సౌలభ్యం గా లేవని బ్యాంకు కస్టమర్లు ఆవేదన చెందుతున్నారు. దీంతో మండలంలోని బ్యాంకు కస్టమర్లు బ్యాంకులలోకి వెళ్లి గంటలకొద్దీ బ్యాంకుల ముందు నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయా శాఖ కస్టమర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీంతో మైక్రో ఏటీఎంలు 1000 కి ?10 చొప్పున కమిషన్లు గుంజుకుంటున్న మినీ ఏటీఎంలలో కస్టమర్లకు భారంగా మారిందని ప్రజలు చెప్పుకుంటున్నారు. ఇకనైనా ఆ శాఖ ఉన్నతాధికారులు స్పందించి త్రిపురాంతకం లోని %ాదీ×% ఎటిఎం లను పునరుద్ధరించాలని ప్రజల కోరుతున్నారు.




# కేంద్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు..



ఐ. పోలవరం **(అఖండ భూమి)**
కేంద్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జూన్ 21వ తారీకు నుండి అక్టోబర్ 4వ తారీఖు జరుగు100 రోజుల ప్రత్యేక అవగాహన ప్రచారాలలో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు ముమ్మిడివరం పరిధిలోని ఐ. పోలవరం మండలం పశువుల్లంక ప్రాథమిక ఉన్నత పాఠశాల నందు గురువారం విస్తరణాధికారి సి హెచ్. నాగలక్ష్మి అధ్యక్షతన అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశాల నందు ఆమె బాలబాలికలను ఉద్దేశించి ప్రస్తుతం సమాజంలో బాలికలు ఎదురుకుంటున్న లింగ వివక్షత, బాల్యవివాహాలు, అక్రమ రవాణా, బాల కార్మికత, లైంగిక దాడులు, యాసిడ్ దాడులు, హత్యాయత్నాలు మొదలైన వాటిపై అవగాహన కల్పించడం జరిగింది. పిల్లల కొరకు మహిళలు కొరకు ఉన్న ప్రత్యేక హెల్ప్ లైన్ నంబర్లు 100,112,181,1098 ఏ పరిస్థితుల్లో వేటిని ఉపయోగించుకోవాలో వివరించారు. నిస్సహాయ పరిస్థితుల్లో ఉన్న మహిళలకు ఆడపిల్లలకు రక్షణగా జిల్లా స్థాయిలో అమలవుతున్న సధనాల గురించి వివరించడం జరిగింది. వివాహ వయస్సు పట్ల అవగాహన కల్పిస్తూ, పిల్లల ఆకర్షణకు గురి కాకుండా నైతిక విలువలు, క్రమశిక్షణ పాటించి ప్రతి విద్యార్థి కోరుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ గురించి పిల్లలకు వివరించారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకుంటూ పోషకాహార లోపానికి గురి కాకుండా పాఠశాల నందు అందజేస్తున్న చిక్కీలు, కోడుగుడ్డు, ఐరన్ మాత్రలు, పాఠశాలలో అందజేసే భోజనంతో పాటు ఇంటి వద్ద ఆకు కూరలు క్రమం తప్పకుండా తీసుకోవాలని దానివలన ఆడపిల్లలకు రక్తంలో హిమోగ్లోబిన్ శాతం 11 గ్రాములకు దాటి ఉంటుందని, నెలసరి సమస్యలు రాకుండా ఉంటాయని, వివరించారు. అలాగే నెలసరి సమయంలో పరిశుభ్రత పాటించడం తప్పనిసరి అని బాలికలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. సత్యనారాయణ, ఇతర పాఠశాల సిబ్బంది, మహిళా పోలీసు కే సోమచంద్రిక, ఎం ఎల్ హెచ్ పి. యు.పద్మ, ఏఎన్ఎం విజయలక్ష్మి, అంగన్వాడి సిబ్బంది, ఆశ కార్యకర్తలు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మండల విద్యాశాఖ అధికారి బి సత్తిబాబు....



ఎస్ రాయవరం **(అఖండ భూమి)**
మండల ఇంచార్జ్ విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన బి సత్తిబాబు ని కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు వారికి మండల విద్యాశాఖకు స్వాగతం పలికి తెలియజేసిన ఎస్ రాయవరం పిఆర్టీయు బృందం పాఠశాల పారిశుద్ధ్య కార్మికుల, నైట్ వాచ్మెన్ వేతనాలు వెంటనే చెల్లించే విధంగా ఉన్నత స్థాయి అధికారులతో మాట్లాడి చొరవ చూపాలని వారిని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ రాయవరం పి ఆర్ టి యు అధ్యక్షులు భద్ర రావువివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# 5 రోడ్ల జంక్షన్ వద్ద వినాయక ఉత్సవాల్లో భాగంగా భారీ అన్న సంతర్పణ కార్యక్రమం..

(అనకాపల్లి జిల్లా) నర్సీపట్నం, **(అఖండ భూమి)**
నర్సీపట్నం ఐదు రోడ్ల జంక్షన్ వద్ద గల బాల వినాయక ఆలయంలో దేవాదాయ దేవాదాయ మరియు ధర్మదాయ శాఖ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లుగా కమిటీ సభ్యులు ఉత్సవ వేడుకలు తెలియపరిచారు. ఈ సందర్భంగా ఉత్సవ వేడుకల అధ్యక్షులు లగుడు సత్తిబాబు మాట్లాడుతూ ఇక్కడి ఉత్సవ నిర్వహణ కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు అర్చన కార్యక్రమంతో పాటు ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటల నుండి 2 గంటల వరకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ప్రతిరోజు సుమారు 2000 మందికి అన్నదానం జరుపుతున్న కార్యక్రమం జరుగుతుందన్నట్లుగా ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లగుడు సత్తిబాబు, అర్చకులు గణేశ్వరరావు, శంకర్ రెడ్డి, ఆర్ గోవిందుకమిటీ సభ్యులు పాల్గొన్నారు అని తెలియపరిచారు.





# ఘనంగా వినాయక ఉత్సవ వేడుకల నిమజ్జనం..



(అనకాపల్లి జిల్లా) నర్సీపట్నం, **(అఖండ భూమి)**
బడి ఈడు పిల్లలతో వినాయక విగ్రహ ఏర్పాటు వినాయక ఉత్సవ వేడుకలు జరిపించే విధంగా ఇక్కడి స్థానిక ఎస్సీ కాలనీ కింద వీధిలో పిల్లలకు తల్లిదండ్రులు సహకారం అందించే విధంగా ఉత్సవ వేడుకలను జరిపించడం జరిగింది. అయితే గురువారం నిమజ్జనం కార్యక్రమంలో మెయిన్ రోడ్డు పై గల ట్రాఫిక్ ను దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు పిల్లలకు తోడుగా ఉండి వినాయక నిమజ్జనం కార్యక్రమం పూర్తి జరుగునట్లుగా తెలియపరిచారు.

# పోషకాలు ఉన్న ఆహారం

**తక్కువ ఖర్చుతో ఎక్కువ తీసుకోవాలి**

**సీడీపీవో ఎన్ లక్ష్మి పార్వతి**

పిట్టలవానిపాలెం **(అఖండ భూమి)**
బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండల కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా సీడీపీవో ఎన్ లక్ష్మి పార్వతి మాట్లాడుతూ బాలింతలు గర్భవంతులు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవటం వలన ఆరోగ్యం పదిలంగా ఉండటంతో పాటు వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు ఏడాది లోపు పిల్లలకు పౌష్టికాహారలోపం ఆకుకూరలు పాలు మాంసం ఏ సి విటమిన్లు ఉన్న ఆహారం ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో ఎ న్ మ్ ప్రేమకుమారి మహిళపోలీస్ లీలావతి అంగన్వాడి కార్యకర్తలు నాగమణి సువర్ణ నాగలక్ష్మి వెంకటేశ్వరమ్మ కల్యాణి రమణమ్మ అంగన్వాడి చిన్నారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



# గణేష్ ఉత్సవాలకు గాదె మధుసూదన్.నగదు అందజేత

కర్లపాలెం **(అఖండ భూమి)**
బాపట్ల నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె మధుసూదన రెడ్డి కర్లపాలెం మండలం యెట్రివారిపాలెం గ్రామంలోని శ్రీ గణపతి స్వామి వారి దేవస్థానం నందు నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలకు 10,000 నగదును పంపించగా గాదె యువసేన ఆలయ ఉత్సవ కమిటీ వారికి గ్రామ పెద్దల సమక్షంలో అందించటమైనది.




# వాసవి వనితా క్లబ్ అధ్వర్యంలో ఖమ్మం వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

సూర్యాపేట, **(అఖండ భూమి)**
ఇటీవల కురిసిన వర్షాలతో వరదలు రావడంతో సర్వం కోల్పోయిన ఖమ్మం జిల్లా వాసులకు సూర్యాపేట వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు వాసవి క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు పసుపర్తి జ్యోతి తెలిపారు గురువారం జిల్లా కేంద్రంలోని వాసవి ఇంటర్నేషనల్ కార్యాలయం నుండి ఖమ్మం నిత్యవసర సరుకుల వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం వరద బాధితులకు సహాయార్థం వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో బియ్యము, నిత్యవసర సరుకులు, పిండి వంటలు,పండ్లు, బ్రెడ్లు, సబ్బులు, వాటర్ బాటిల్స్ 500 ప్యాకెట్ల పులిహోర ప్యాకెట్లు,చీరలు, దుప్పట్లు, టవల్స్, విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు పలకలు, ప్యాడ్లు పంపిణీ చేయడం కొరకు తీసుకు వెళుతున్నట్లు తెలిపారు. అడగగానే సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాచర్ల లక్ష్మి, ఐపిసి గుండా ఉపేందర్ గుడుగుంట్ల విద్యాసాగర్ ఆర్ సి గుండా సుధా మాధురి, మిట్టపల్లి రమేష్ యూత్ క్లబ్ అధ్యక్షులు మాడుగుల మణికంఠ, వనిత క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ తెల్లాకుల శ్రీదేవి జెడ్ సి పసుపర్తి కృష్ణమూర్తి తేలుకుంట్ల వెంకన్న ఫాస్ట్ ప్రెసిడెంట్ చల్లా భారతి వాసవి వనిత గ్రూప్ సభ్యులు మేకప్ పద్మజ, నీలా ఉమా రాణి పాలవరపు భవాని, పొదుగంటి లీల సెక్రటరీ విజయ ట్రేజరర్ నల్లపాటి రమాదేవి తదితరులు పాల్గొన్నారు..



# ఆదర్శ ఉపాధ్యాయుడు కాకర్ల సత్యనారాయణ సేవలు మరువలేనివి.-యం ఇ ఓ.




యర్రగొండపాలెం : (అఖండ భూమి)
మండలంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో యన్ సి సి ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కాకర్ల సత్యనారాయణ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా టీచర్స్ డే నాడు అవార్డు పొందటం మన మండలానికి గర్వకారణమనీ , ఆయన సేవలు అందరికీ ఆదర్శనీయమనీ యంఇఓ ఆంజనేయులు కొనియాడారు.విధి నిర్వహణలో ఎప్పటికప్పుడు నూతన ఒరవడులతో విద్యార్థులకు మార్గదర్శకమై ఎన్నో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు.ఆడపిల్లలంటే కేవలం చదువు , ఇంటికి మాత్రమే పరిమితం కాకుండా యన్ సి సి ద్వారా వారికి ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చిన గురువు కాకర్ల సత్యనారాయణ అన్నారు.యన్ సి సిలో ఎంతోమంది విద్యార్థులను రాష్ట్రస్థాయి ర్యాంకులను, ట్రిపుల్ ఐ టి సీట్లు సాధించటంలో ప్రత్యేక శిక్షణద్వారా మారుమూల పశ్చిమ ప్రకాశం విద్యార్థులకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత సత్యనారాయణదన్నారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు రమాదేవి మాట్లాడుతూ కర్తవ్యదీక్షతో పనిచేసే సత్యనారాయణ నిరంతరం విద్యార్థుల ఉన్నతికోసం పరితపించి ఉన్నత మార్గాలకు బాటలు వేయటం అందరికీ ఆదర్శనీయమన్నారు.సమయపాలన,కర్తవ్య దీక్ష అందరూ పాటించాలని పిలుపునిచ్చారు.తమ పాఠశాల ఉపాధ్యాయులు జిల్లా స్థాయి అవార్డు పొందటం ఎంతో హర్షణీయమనీ,ఇంకా భవిష్యత్తులో రాష్ట్ర , జాతీయ ఉన్నత అవార్డులు పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు.పాఠశాల ఛైర్మన్ రసూల్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులను తమ స్వంత పిల్లలుగా భావించే ఉపాధ్యాయులు ఉండటం ఒక అదృష్టమనీ , సత్యనారాయణ జిల్లా అవార్డు పొందటం చాలా ఆనందంగా వుందన్నారు.ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు , ఉపాధ్యాయులూ , శ్రేయోభిలాషులు ఆయన సేవలు కొనియాడుతూ ఇప్పటికి పాఠశాలలో దాదాపు 100 మంది విద్యార్థులు యన్ సి సి శిక్షణ పొంది మంచి స్థితిలో వున్నారనీ, ఇంకా 100 మంది శిక్షణలో వున్నారనీ సత్యనారాయణ ఉన్నత శిఖరాలధిరోహించాలని కోరారు.సన్మాన గ్రహీత సత్యనారాయణ మాట్లాడుతూ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు , మరియు సహచర ఉపాధ్యాయుల సహకారం మరువలేనిదనీ , ఎన్ని సమస్యలెదురైనా వెనుకడుగు వేయకుంటే మంచి విజయాలు సాధించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో యంఇఓ , ప్రధానోపాధ్యాయురాలు, ఎస్ఎంసి ఛైర్మన్ మరియు ఉపాధ్యాయులు భాస్కర్, బ్రహ్మయ్య, సలాం, తేజా నాయక్ రజనీ, సరస్వతి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.అనంతరం సత్యనారాయణ దంపతులను మండల విద్యాశాఖధికారి,ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.

# కొండవాగులో పడి దివ్యాంగ గిరి బాలిక మృత్యువాత

## పోలీస్, రెవెన్యూ, మండల పరిషత్ సిబ్బంది సమక్షంలో శవ పంచనామా



కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి)
కొండవాగు రూపంలో మృత్యువు 11 సంవత్సరాల బాలికను మృత్యువు కబళించిన హృదయ విషాదకర ఘటన అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలంలో చోటుచేసుకుంది. కొయ్యూరు మండలం బూదరాళ్ల పంచాయతీ అత్యంత మారుమూల గోధుమలంక గ్రామానికి చెందిన పాంగి సన్యాసిరావు, కాసులమ్మ దంపతుల పెద్ద కుమార్తె 11 ఏళ్ళ హిందూజ



మంగళవారం ఉదయం కుటుంబీకులు ఇంట్లో ఎవరులేని సమయంలో గ్రామ సమీపంలో గల కొండవాగు వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు గల్లంతైంది. కుమార్తె కనిపించకపోవడంతో ఆమె ఆచూకీకై కుటుంబీకులు గ్రామస్తులు వెతకడంతో బుధవారం సాయంత్రం బాలిక మృతదేహం కుటుంబీకులకు లభ్యమయింది. సమాచారం తెలుసుకున్న కొయ్యూరు ఇన్చార్జి తహసిల్దార్ సీతారాం ఆర్ఐ రాజన్న దొర, ఎంపీడీవో మేరీ రోజ్, మంప పోలీసులు గ్రామానికి వెళ్లి గ్రామస్తులను కుటుంబీకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గోధుమలంక గ్రామం అత్యంత మారుమూల కావటం ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాగులు పొంగి ప్రవహిస్తుండడంతో ప్రమాదవశాత్తు కొండవాగులో గల్లంతై బాలిక మృతి చెందిన విషయాన్ని రెవెన్యూ సిబ్బంది జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చింతపల్లి ఏరియా ఆసుపత్రికి చెందిన వైద్య నిపుణులను మారుమూల గోధుమలంక గ్రామానికి వెళ్లాలని ఆదేశించారు. దీంతో గురువారం ఉదయాన్నే కొయ్యూరు నుండి రెవెన్యూ, పోలీస్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది అతి కష్టం మీద కాలినడకన గ్రామానికి చేరుకున్నారు. అనంతరం అక్కడికి వచ్చిన వైద్య సిబ్బంది పోలీసులు రెవెన్యూ సిబ్బంది సమక్షంలో బాలిక మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం ఉదయం కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో 10 – 11 గంటల మధ్యలో బయటకు వెళ్లిన హిందూజ కనిపించకపోవడంతో ఆమె ఆచూకీకై గాలించినట్లు తెలిపారు. ఎట్టకేలకు బుధవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో బాలిక మృతదేహం వాగులో లభ్యమయిందని సమాచారాన్ని పోలీసులు రెవెన్యూ సిబ్బందికి తెలియజేసేటప్పటికీ సమయం మించి పోవడం బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించేందుకు అవకాశం లేకపోవడంతో విషయాన్ని పోలీసులు రెవెన్యూ సిబ్బందికి తెలియజేసినట్లు తెలిపారు. శవ పంచనామా అనంతరం బాలిక మృతి విషయమై గ్రామస్తులు కుటుంబీకుల నుండి మంప పోలీసులు రెవెన్యూ సిబ్బంది వివరాలు అడిగి నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు పండయ్య గంగాధర్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ మంప పోలీసులతోపాటు రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పత్తికొండ నియోజకవర్గం నుండి 23 లక్షలు వరద బాధితులకు ఆర్థిక సహాయం..



కర్నూలు (అఖండ భూమి)
కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం నుంచి పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యాం బాబు ఆధ్వర్యంలో 23 లక్షల రూపాయలు వరద బాధితులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విజయవాడ





సెక్రటేరియట్ నందు వరద బాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్ కు పత్తికొండ నియోజకవర్గం నుంచి 23 లక్ష రూపాయల చెక్కును ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడుకి అందివ్వడం జరిగింది. దీంతో పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కే ఈ శ్యాం బాబును అభినందించారు. పత్తికొండ నియోజకవర్గం శాసనసభ సభ్యులు కె. ఈ .శ్యామ్ కుమార్ .ఈ ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు టీ.జీ.భరత్ జిల్లా అధ్యక్షులు తిక్కా రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి , నాగేశ్వరరావు యాదవ్ , తుగ్గలి నాగేంద్ర, సుబ్బరాయుడు, జ్ఞానేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు

# వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ




యర్రగొండపాలెం (అఖండ భూమి)
విజయవాడ నగరంలో వరద బాధితులకు యర్రగొండపాలెంనకు చెందిన ఎన్టీఆర్ కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు (ఏపీ) కళా విభూషణ్, డాక్టర్ చీదెళ్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 540 కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు ప్రారంభించగా విజయవాడ నగరంలోని 59వ డివిజన్ అజిత్ సింగ్ నగర్ తో పాటు 60వ డివిజన్ వాంబే కాలనీలలో నిరాశ్రయులైన పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి షేక్ కరీముల్లా,ఎన్టీఆర్ కళాపరిషత్ ఉపాధ్యక్షుడు సాలీగ్రాం, కార్యదర్శి కెవి నారాయణ, సభ్యులు పోల్లా ధరవంతు, డాక్టర్ చలువాది లక్ష్మణ్, ఏటూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ ఫోటోలు అప్లోడ్ చేయాలి.

## ఎంపిడివో వైవీ నాగేశ్వర ప్రసాద్



యర్రగొండపాలెం (అఖండ భూమి)
యర్రగొండపాలెం మండలంలోని వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు వారంతో ప్రతి సోమ, గురువారాల్లో ప్రభుత్వ పాఠశాలల్లోని టాయిలెట్లను పరిశీలించి శానిటేషన్ ఫోటోలను యాప్లో అప్లోడ్ చేయాలని ఎంపిడివో వైవీ నాగేశ్వర ప్రసాద్ గురువారం తెలిపారు. నిర్లక్ష్యం చేసిన వారిపై క్రమ శిక్షణా చర్యలు తప్పవన్నారు. ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించి వంద శాతం ఫోటోలు అప్లోడ్ చేసి యర్రగొండపాలెం మండలాన్ని ముందజలో ఉంచాలని ఆయన కోరారు

# బీసీ కాలనీలో తలుపులమ్మ తల్లి గుడి వద్ద శుక్రవారం భారీ అన్నదాన కార్యక్రమం..

(అనకాపల్లి జిల్లా) నర్సీపట్నం, (అఖండ భూమి)
నర్సీపట్నం స్థానిక బీసీ కాలనీలో వినాయక ఉత్సవ వేడుకలు సందర్భంగా శుక్రవారం రోజు తలుపుల తల్లి గుడి వద్ద భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుగా కమిటీ ఆధ్వర్యంలో సభ్యులు తెలియజేశారు. అయితే ఈ కార్యక్రమం తెలుగుదేశం నాయకులు లాలం మురళీకృష్ణ




ఆధ్వర్యంలో నిర్వహినగా జరుగుతున్నట్లుగా కమిటీ సభ్యులు తెలియపరచడం జరిగింది. కావున యావన్మంది విచ్చేసి తమ కార్యక్రమంలో జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లాలం మురళీకృష్ణ గారు తెలుగు యువత నాయకులు మరియు బీసీ కాలనీ యూత్ యువకులు పాల్గొనడం జరిగిందన్నారు.

# కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా వంటిపల్లి.


## -13న ఆలమూరులో ప్రమాణ స్వీకారోత్సవం.

ఆలమూరు (అఖండ భూమి)
కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ అధ్యక్షునిగా మండల కేంద్రం ఆలమూరుకు చెందిన మురళీకృష్ణ రైస్ మిల్స్ అధినేత వంటిపల్లి పాపారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఈ నెల 13న ఆలమూరులో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షునిగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, అధ్యక్షునిగా వంటిపల్లి పాపారావు, కార్యదర్శిగా సత్తి భామిరెడ్డి, ఉపాధ్యక్షులుగా రాయుడు సుభాకర్, సయ్యపరాజు బంగారు రాజు, కోశాధికారిగా వెత్సా సూర్య కోటి



ప్రకాష్ రావు, సంయుక్త కార్యదర్శిగా ఉండమట్ల పరమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈనెల 13 శుక్రవారం ఆలమూరు సమీపంలోని కొత్తూరు సెంటర్ ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం 3 గంటలకు నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# చొప్పెల్ల గ్రామంలో బాలగణపతి మందిరంలో నేడు విద్యా గణపతి పూజ.



ఆలమూరు **(అఖండ భూమి)**

ఆలమూరు మండల చొప్పెల్ల గ్రామంలోని గవర్నమెంట్ ఆసుపత్రి వెనుక వీధిలో బాల గణపతి కమిటీ వారు 23 సంవత్సరాలుగా గణపతి నవరాత్రుళ్ళు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. గణపతి నవరాత్రుల్లో భాగంగా ఈ సంవత్సరం ఈ రోజు దశమి శుక్రవారం రాత్రి 7 గంటలకు విద్యాగణపతికి సంబంధించి సరస్వతి పూజను అత్యంత ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేసారు. వివిధ తరగతులలో ప్రస్తుతం చదువుచున్న చొప్పెల్ల గ్రామంలోని విద్యార్థివిద్యార్థినిలు ఈ సరస్వతి పూజలో పాల్గొంటారని, పూజకు వచ్చిన స్టూడెంట్స్ అందరికి ఆయా తరగతులను బట్టి పలకలు, బలపాలు, వైట్ పేపర్ బుక్స్, పెన్స్ దాతల సహకారంతో ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని కమిటీ కుర్రాళ్ళు తెలియజేశారు. ఈ సంవత్సరం వినాయకుడి విగ్రహ దాత యర్రంశెట్టి ఆంజనేయులు కుటుంబసభ్యులని, ఈ సంవత్సరం వినాయకుడి భారీ విగ్రహం, భారీ లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగినదని అందరు సహకరించి చందాలు విరివిగా ఇచ్చి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి సహకరించాలని దాతలను బాలగణపతి ఉత్సవ కమిటీ కుర్రాళ్ళు కోరుచున్నారు.

# ఒక పక్క ప్రభుత్వ ఉద్యోగం... మరో పక్క నీటి విడుదల ఉద్యోగం

## ఇలా ప్రతి ఒక్కరు ఇన్నిఉద్యోగాలు చేయొచ్చ

## షాడో సర్పంచ్... ఎంపీటీసీ గా కూడా వ్యహారం

## ఇంతే కాదండోయ్

## ప్రభుత్వ ఉద్యోగాలు అన్ని నాకే కావాలి అనేది అతని స్వార్థం

## మాట్లాడితే బాపట్ల ఎమ్మెల్యే నా జేబులో అనే విధంగా బిల్డప్

## ఈ బిల్డప్ బాబాయ్ దెబ్బకి నాయకుల పరువు మంటకలుస్తుందిఅంటున్న మండల ప్రజలు

బాపట్ల క్రైమ్ బ్యూరో **(అఖండ భూమి)**



ఒక పక్క ప్రభుత్వ ఉద్యోగిగా మరో పక్క షాడో నాయకునిగా ఒక వ్యక్తి గత ప్రభుత్వం నుండి తన అజమాయిషీ చలాయిస్తూ వచ్చాడు. అనుకోకుండా ప్రభుత్వం మారటం తో ఆయన అనుకున్న ఆశయాలకు అడ్డం పడింది. కానీ అక్కడే ఆయన మెదడు కి పదును పెట్టాడు. అనుకున్నదే తడవుగా ఆయన మాజీ గురువు అయిన టీడీపీ పక్క గ్రామ సర్పంచ్ తో మాట మంతి కలిపి ముందుకు సాగారు. అసలే ప్రజలను రక్షించే పని చేసుకుంటూ గతంలో నుండి గ్రామానికి నీటి ని వదిలే ఉద్యోగం చేస్తూ కాసుల పంట పండించుకుంటున్నాడు సదరు ప్రభుద్దుడు. ఇదెక్కడో కాదండి పిట్టలవాని పాలెం మండలంలో సంగుపాలెం గ్రామమలోనే. అయితే ఇక్కడే ఒక విషయం మరచారు. చేసే పని చేస్తూ గ్రామ అబివృద్ధి పై దృష్టి పెడితే ఎవరు పట్టించుకునే వారు కాదు. కానీ అతను పదవులు, అధికారం, ఉద్యోగాలు తన కుటుంబానికి తప్ప ఎవరికి రాకూడదు అని అనేక ఎత్తులు చిత్తులు ప్రజలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని గ్రామంలో ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. అంతే కాక మంచినీటి చెరువు కూడా చేపల చెరువు గా మార్చి గ్రామంలో నీటి సమస్య కృత్రిమంగా సృష్టించడాని గ్రామంలో ప్రజలు చర్చించుకుంటున్నారు. అంతే కాకుండా సంపాదనే ధ్యేయంగా చేపలు పట్టటం ప్రభుత్వ సామాన్లు అమ్ముకోవడం తదితర కోణాలు కూడా సదరు ఉద్యోగ నాయకునికి సొంతం.ఈయన అక్రమాలు అడిగిన వారిని రక్తం చిందేలా కొట్టటం చెవులు కోయటం వంటివి చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన సంఘటనలు కూడా లేకపోలేదు. అసలే రాక్షబాట శాఖలో ఉద్యోగం ఎందరో క్రిమినల్స్ తో పరిచయం దీనితో ప్రజలు బిక్కు బిక్కు మంటూ సదరు వ్యక్తి తప్పులు చేసిన మిన్నకుంటున్నారు. దీనికి ప్రధాన కారణం పిట్టల వాని పాలెం మండలంలోని ఒక షాడో ఎం ఎల్ ఏ అని మండలంలో పుకార్ల షికార్లు తెగ చక్కెరల కొడుతున్నాయి సదరు షాడో ప్రతి గ్రామమలో ప్రతిపక్ష పార్టీ అధికార పార్టీ నాయకులని వర్గాలు గా చేసి తన ఆధిపత్యం చూపడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. ఎందుకంటే కష్టపడి పార్టీ లో ఉన్నవారికి కంటే పార్టీ మరే వారికి ప్రాధాన్యత ఇవ్వడం కొంత పార్టీ కి నష్టం చేకూరే అంశం గా మారింది.ఈ పరిణామాలతో అసలు అధికార పార్టీ క్యడర్ కూడా తమ పని తాము చేసుకుంటూ ఉన్నారు. రాబోవు స్థానిక సంస్థల్లో వీరి భరతం పెట్టటానికి సిద్ధంగా ఉన్నారు. మరి చూడాలి ఇప్పటికన్న సదరు షాడో ఉద్యోగ నాయకుడు మారుతాడా?లేక ఈ సారి అతని చరిత్ర రాస్తే మారుతాడా...

# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ జిపి కార్యదర్శి..

### -ఇంటి నెంబర్ కోసం 8వేలు డిమాండ్ చేసిన కార్యదర్శి నవీన్ కుమార్

### -ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు






నిజామాబాద్ జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట్ గ్రామపంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్ 8వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న సంఘటన జిల్లాలో కలకలం రేపింది. ఏసీబీకి పెద్ద పెద్ద తిమింగలాలు చిక్కుతున్న లంచాలు తీసుకోవడాలు ఆగడం లేదు. అనంతరం ఎసిబి డిఎస్పి శేఖర్ గౌడ్ మాట్లాడుతూ ఒక ఆటో డ్రైవర్ కొత్తగా కట్టుకున్న ఇంటి నెంబర్ కోసం గ్రామపంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్ పదివేల లంచం అడిగాడని. చివరికి 8 వేలకు ఒప్పందం కుదరడంతో బాధితుడు గత వారం రోజుల నుండి ఫోన్లు చేస్తున్నాడని దీంతో బుధవారం 8వేల లంచం తీసుకుంటూ ఉండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని ఎనిమిది వేల రూపాయలను రికవరీ చేసి. రికార్డులను సీజ్ చేశామని. విచారణ నిమిత్తం రిమాండ్ కు తరలించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా ప్రజలకు లంచాలు అడిగితే ఏసీబీకి సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు. ఈయన వెంట ఏసిబి ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్. వేణు. నగేష్ ఉన్నారు.

# సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రక్తహీనతపై పరీక్ష శిబిరం.



కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

గురువారం రోజున మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏడవ జాతీయ పోషణ మాసంలో భాగంగా కే.జీ. బీ.వీ. టెక్రియల్, జెడ్.పి.హెచ్.ఎస్. టేక్రియల్ పాఠశాలల విద్యార్థులకీ రక్తహీనత పరీక్ష శిబిరం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తహీనత పట్ల విద్యార్థినిలకు అవగాహన కల్పిస్తూ రక్తహీనతను తగ్గించుటకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అదే విధంగా కలెక్టర్ మాట్లాడుతూ కిషోర్ బాలికలు రక్తహీనత లేకుండా పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని తగిన వైద్య పరీక్షలు చేసుకోవాలని , అవసరమైన చికిత్సలు తీసుకోవాలని సూచించారు. అలాగే అన్ని పాఠశాలలో కిషోర్ బాలికలకు తగిన పరీక్షలు ఎప్పటికప్పుడు చేస్తూ ఉండాలని అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో 363 మంది విద్యార్థినులకు రక్తహీనత పరీక్ష చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇందుప్రియ, వైస్ చైర్మన్ అనిత, బి దబ్ల్యు బావయ్య డిఎంహెచ్వో చంద్రశేఖర్ ,డి.ఈ.ఓ రాజు, సిడిపిఓలు, సూపర్వైజర్లు హెల్త్ డిపార్ట్ స్టాఫ్ ఒంగోలు ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి క్రీడలకు చెముడులంక శ్రీ సత్య విద్యానికేతన్ విద్యార్థి సుజిత్ కుమార్ ఎంపిక.

ఆలమూరు **(అఖండ భూమి)**



జిల్లాస్థాయి ఓపెన్ సౌత్ జోన్ విభాగంలో కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలం ఊబలంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన అండర్ 16 విభాగంలో ఆలమూరు మండలం చెముడులంక శ్రీ సత్య విద్యానికేతన్ కు చెందిన విద్యార్థులు జి సుజిత్ కుమార్ రన్నింగ్ విభాగంలో ద్వితీయ స్థానాన్ని సాధించి జిల్లా క్రీడలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ విజయకుమార్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కె రామకృష్ణ విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎలుకల నివారణతోనే అధిక దిగుబడులు.








ఆలమూరు **(అఖండ భూమి)**

ఎలుకలను సరైన సమయంలో నివారించడం వల్లే రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని




నాయకులు అన్నారు. గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆలమూరు మండలంలోని గ్రామాల్లో సామూహిక ఉచిత ఎలుకల మందు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతు భరోసా కేంద్రం ప్రాంగణంలో బ్రోమోడైలిన్, నూకలు, నూనెతో కలిపిన ఎలుకల మందును రైతులకు వ్యవసాయ సిబ్బంది అందజేశారు. రైతులంతా సామూహికంగా ఈ విషపు ఎరను ఒకే రోజు ఎలుకలు బొరియలలో పెట్టాలని కోరారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబే మాకు ఆదర్శం - ఎమ్మెల్యే డాక్టర్ అశోక్



ఇచ్చాపురం: **(అఖండ భూమి)**

ఇచ్చాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ కు కవిటి మండలం మడియార పుట్టుక గ్రామంలో గురువారం పౌర సన్మాన కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. గ్రామంలోని ఎం డి ఆర్ యూత్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అశోక్ మాట్లాడుతూ... నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమకు ఆదర్శమని, ప్రజలకు ఎలా సేవలందించాలో ఆయన దగ్గర నుంచి చూసి నేర్చుకున్నామని అన్నారు.నిరుద్యోగ యువతకు ఉపాధి అందించాలని,రైతులకు సాగునీరు అందించాలని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని అందించాలని నిరంతర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తపిస్తున్నారని అన్నారు. ఆయన్ను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు

# విద్యార్థులకు జేసిఐ పురస్కారాలు

ఇచ్చాపురం: **(అఖండ భూమి)**




వాయిస్ ఆఫ్ యూత్ సర్వేలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఇచ్చాపురం జే సి ఐ క్లబ్ ప్రతినిధులు పురస్కారాలను అందించారు. జెసిఐ వారోత్సవాలలో భాగంగా పట్టణంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో, జూనియర్ కళాశాలల్లో గురువారం ఈ సర్వే నిర్వహించారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలను పలువురు విద్యార్థులు అద్భుతంగా స్పందించారు. ఉత్తమంగా స్పందించిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక పురస్కారాలను ధ్రువపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో జెసిఐ క్లబ్ అధ్యక్షులు షణ్ముఖరావు,దిలేశ్వరరావు,కాళ్ల జయదేవ్, వెచ్చా రాము తదితరులు పాల్గొన్నారు.

# సమీపిస్తున్న 15వ. తారీకు -రైతు ఐక్య కార్యాచరణ కమిటీ డెడ్ లైన్

## -ప్రభుత్వం స్పందించకపోతే 16న. తాసిల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు


## -మీడియా సమావేశంలో హెచ్చరించిన రైతు ఐక్య కార్యచరణ కమిటీ సభ్యులు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**
ఎన్నికల్లో ఇచ్చిన విధంగా షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేసి. రైతు భరోసా 7500 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గత నెల 24న. మూడు నియోజకవర్గాల రైతులు జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. రైతు జేఏసీ సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి సెప్టెంబర్ 15 వరకు గడువు ఇచ్చారు. ఈనెల 12వ. తేదీ పూర్తి కావస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి హామీ రాకపోవడంతో రైతు జేఏసీలో సందిగ్ధత నెలకొంది. గురువారం ఎంఆర్ గార్డెన్ లో రైతు ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు మీడియా సమావేశాన్ని నిర్వహించి వారు మాట్లాడుతూ షరతులు లేని రుణమాఫీపై ప్రభుత్వము నుండి ఎలాంటి స్పందన లేదని ఈనెల 15 వరకు స్పష్టత రాకపోతే 16న. అన్ని మండల కేంద్రాల్లోని తాసిల్దార్ కార్యాలయల ఎదుట ధర్నా ధర్నా



కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతు ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులుఇట్టేడి లింగారెడ్డి. నూతల శ్రీనివాస్ రెడ్డి. దేగాం యాద గౌడ్. దేవరాం. సుక్కి సుధాకర్. తిరుపతి రెడ్డి. అద్దూరి గంగారెడ్డి లు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై రాజేష్



బూర్గంపహాడ్ **(అఖండ భూమి)**
బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి సన్నిదినందు కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రి మహోత్సవాలలో భాగంగా...ఉత్సవ కమిటీ శ్రీ సీతారామాంజనేయ యూత్ వారి ఆధ్వర్యంలో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి చేపట్టిన మహాన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బూర్గంపహాడ్ ఎస్సైరాజేష్. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామాంజనేయ దేవాలయ కమిటీ నిర్వాహకులు,స్థానిక ఉత్సవ కమిటీ,సభ్యులు, గ్రామస్థులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మరణం ఉద్యమానికి తీరని లోటు సిద్ధిరాములు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**
సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి
సీతారాం ఏచూరి మృతికి బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర కమిటి గురువారం ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి చెందడం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వామపక్ష ఉద్యమానికి తీరనిలోటుగా బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర కమిటి భావిస్తున్నదిని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సిరిగాద సిద్దిరాములు తెలిపారు.
ఆయన ఆయన మృతి భారతదేశ వామపక్ష ఉద్యమానికి కోలుకోలేని దెబ్బలాంటదన్నారు.

# గణేష్ మండపాలకు 16 క్వింటాళ్ల బియ్యం..

## -పంపిణీ చేసిన గంగోల్ల ప్రళయ్ తేజ్

## -చిన్న గణేష్ కు 50. పెద్ద గణేష్ మండపానికి 100 కిలోల చొప్పున పంపిణీ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**
ఆర్మూర్ నియోజకవర్గం కల్లడి గ్రామంలోని గణేష్ మండపాల అన్నదానం కోసం భారతీయ జనతా యువమోర్చా ఆలూరు మండల అధ్యక్షుడు గంగోల్ల ప్రళయ్ తేజ్ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని భావించి సొంత డబ్బులతో చిన్న గణేష్ మండపాలకు 50 కిలోలు. పెద్ద మండపాలకు 100 కిలోల వరకు గురువారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదవాడు ఒక్క పూట కడుపునిండా తిన్న ఆ సంతోషం మనసుకు చాలా ఆనందాన్నిస్తుందని అన్నారు. అన్నదానాన్ని భక్తులు అన్న ప్రసాదంగా భావిస్తారని. హిందువులలో ఐక్యత నింపాలని. హిందూ బంధువులందరూ ఐక్యత పండుగలను జరుపుకోవాలనే ఉద్దేశంతో గణేష్ మండపాలకు బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

# సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రక్తహీనతపై పరీక్ష శిబిరం.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**
మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏడవ జాతీయ పోషణ మాసంలో భాగంగా కే.జీ. బీ.వీ. టెక్రియల్, జెడ్.పి.హెచ్.ఎస్. టేక్రియల్ పాఠశాలల విద్యార్థులకీ రక్తహీనత పరీక్ష శిబిరం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తహీనత పట్ల విద్యార్థినిలకు అవగాహన కల్పిస్తూ రక్తహీనతను తగ్గించుటకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అదే విధంగా కలెక్టర్ మాట్లాడుతూ కిషోర్ బాలికలు రక్తహీనత లేకుండా పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని తగిన వైద్య పరీక్షలు చేసుకోవాలని , అవసరమైన చికిత్సలు తీసుకోవాలని సూచించారు. అలాగే అన్ని పాఠశాలలో కిషోర్ బాలికలకు తగిన పరీక్షలు ఎప్పటికప్పుడు చేస్తూ ఉండాలని అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో 363 మంది విద్యార్థినులకు రక్తహీనత పరీక్ష చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇందుప్రియ, వైస్ చైర్మన్ అనిత, బి డబ్ల్యు బావయ్య డిఎంహెచ్వో చంద్రశేఖర్ ,డి.ఈ.ఓ రాజు, సిడిపిఓలు, సూపర్వైజర్లు హెల్త్ డిపార్ట్ స్టాఫ్ ఒంగోలు ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి ఒకటి.. నిర్మాణం మరొకటి

## -నిద్ర మత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు

## -అనుమతులు ఇస్తారు.. నిర్మాణ సమయంలో వెళ్లి పరిశీలించారు

## -కూర్చున్న చోటే వేళల్లో జీతాలు

## -వృత్తికి న్యాయం చేయలేని అధికారులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**
ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో అక్రమ కట్టడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ఇంటి నిర్మాణానికి అనుమతి పొంది. కమర్షియల్ నిర్మాణాలు చేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదు. అనుమతి తీసుకున్న చోట నిర్మాణం చేస్తున్నారా. సెట్ బ్యాక్ ఉందా. అనుమతి తీసుకున్న ప్రకారం నిర్మాణం చేస్తున్నారా. అనే విషయాలను అస్సలు పట్టించుకోరు. కూర్చున్న చోటే నెల నెల వేళల్లో జీతాలు తీసుకుంటూ వృత్తి ధర్మానికి న్యాయం చేయడం లేదు. అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని ఫిర్యాదులు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. పత్రికల్లో కథనాలు వస్తున్న షరా మామూలే కదా అని మొద్దు నిద్రను అవలంబిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకుని జరిమాణాలు వేస్తే మున్సిపల్ కి ఆదాయం సమకూరుతుంది. పాత భవనాలపై రెండు. మూడు అంతస్తులు నిర్మాణాలు చేసి పాత భవన ఇంటి పన్నును చెల్లిస్తున్నారు. ఈ విషయం తెలిసిన మనకెందుకులే అని చూసి చూడనట్లు వ్యవహరించడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. వెంకటేశ్వర కాలనీలో గృహ నిర్మాణానికి అనుమతి పొంది కమర్షియల్ నిర్మాణం చేస్తున్నారు. దాని పక్కనే మరోటి పాత భవనం పై మరో ఫ్లోర్ వేసి నిర్మాణం చేస్తున్నారు. అక్కడే మరోచోట మున్సిపల్ డ్రైనేజీ పై ఇంటి నిర్మాణం చేస్తున్నారు. ఈ విషయాన్ని కొత్తగా వచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారి ఆంజనేయులుకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చిన నోటీసులు ఇచ్చామని సమాధానం. కానీ పనులు మాత్రం నిరంతరాయంగా జరుగుతూనే ఉన్నాయి. దీంతో టౌన్ ప్లానింగ్ అధికారులపై ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొత్తగా వచ్చిన టిపిఓకు ఎందుకింత బద్ధకమో అర్థం కాని విషయం.

# మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 7వ జాతీయ

## మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏడవ జాతీయ పోషణ.




కామారెడ్డి జిల్లా : **(అఖండ భూమి)**
భాగంగా కే.జీ. బీ.వీ. టెక్రియల్, జెడ్.పి.హెచ్.ఎస్. టేక్రియల్ పాఠశాలల విద్యార్థులకీ రక్తహీనత పరీక్ష శిబిరం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తహీనత పట్ల విద్యార్థినిలకు అవగాహన కల్పిస్తూ రక్తహీనతను తగ్గించుటకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అదే విధంగా కలెక్టర్ మాట్లాడుతూ కిషోర్ బాలికలు రక్తహీనత లేకుండా పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని తగిన వైద్య పరీక్షలు చేసుకోవాలని , అవసరమైన చికిత్సలు తీసుకోవాలని సూచించారు. అలాగే అన్ని



పాఠశాలలో కిషోర్ బాలికలకు తగిన పరీక్షలు ఎప్పటికప్పుడు చేస్తూ ఉండాలని అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో 363 మంది విద్యార్థినులకు రక్తహీనత పరీక్ష చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇందుప్రియ, వైస్ చైర్మన్ అనిత, బి డబ్ల్యు బావయ్య డిఎంహెచ్వో చంద్రశేఖర్ ,డి.ఈ.ఓ రాజు, సిడిపిఓలు, సూపర్వైజర్లు హెల్త్ డిపార్ట్ స్టాఫ్ , ఏ .ఎన్.ఎం.లు, ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ పాలన అంటూ.. కాంగ్రెస్ ప్రభుత్వం గాడ్సే పాలన చేస్తుంది..

## -వీడియో రిలీజ్ చేసిన మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

## -పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే ఇంటి పై దాడి హేయమైన చర్య

## -15 కార్లలో వచ్చి కాంగ్రెస్ పార్టీ గుండాలు దాడి చేశారు

## -ప్రజాస్వామ్యం..ప్రజా పాలన అంటే ఇదేనా



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**
బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ పార్టీ గుండాలు దాడి చేయడం అప్రకటిత ఎమర్జెన్సీని తలపిస్తుందని బిఆర్ఎస్ పార్టీ ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి గురువారం సోషల్ మీడియాలో ఓ వీడియోను రిలీజ్ చేశారు. ఖమ్మం జిల్లాలో వరద బాధితుల పరిశీలనలో మాజీ మంత్రి హరీష్ రావు పై దాడి. సిద్దిపేట పార్టీ క్యాంప్ ఆఫీస్ పై. ఈరోజు పోలీసుల పర్యవేక్షణలో కౌశిక్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ పార్టీ గుండాలు దాడులు చేయడం దురదృష్టకరం. బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గాంధీ పాలన అంటూ గాడ్సే పాలన కొనసాగిస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే కాల్చడాలు. కూల్చడాలు. దాడులేనా అని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. ఈ సంఘటన చట్ట విరుద్ధమని ఖండించారు. కెసిఆర్ 10 సంవత్సరాలు పాలించిన పాలనలో ఇటువంటి సంఘటనలు ఎన్నడు జరగలేదన్నారు. డిజిపి. కమిషనర్ కాంగ్రెస్ గుండాలపై అటెం టు మర్డర్ కేసులు నమోదు చేయాలని. చేయని పక్షంలో మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అప్పుడు రాష్ట్ర పోలీస్ డిజిపి. కమిషనర్. సీఐ. ఎస్సై ల పేర్లు పింకు బుక్కు రికార్డుల్లో పెడతామని శిక్షలు తప్పవని ఆయన రిలీజ్ చేసిన వీడియోలో హెచ్చరించారు.

# అకాల వర్షాల వల్ల ఇల్లు కూలిపోతే ఇల్లు కట్టిస్తాం

## చైర్ పర్సన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**
కామారెడ్డి పట్టణంలోని ఆరవ వార్డు పాత రాజంపేట గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు మల్లయ్య కు చెందిన ఇళ్ళు కూలి పోవటంతో వెంటనే స్పందించి ఆయన ఇల్లును గురువారం ఆర్ ఐ నరసింహారెడ్డి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, త్వరలో ఎవరెవరి ఇండ్లు కూలిపోయాయో త్వరలో ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కమిషనర్ సుజాత, ఆర్ ఐ నరసింహారెడ్డి,వార్డ్ కౌన్సిలర్ ఆకులరూప రవికుమార్, పిడుగు మమత సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి కార్యక్రమాల్లో ప్రగతి సాధించాలి




కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి మహిళా శక్తి కార్యక్రమాల్లో కామారెడ్డి జిల్లా ముందుండాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకాంక్షించారు. గురువారం రోజున జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా లోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు , సెర్ప్ డిపిఎం, ఏపీఎం , సీసీల తో సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమాల్లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు తగిన ఉపాధి మార్గాల కోసం ఎంపిక చేసి బ్యాంక్ లింకేజి, స్త్రీనిధి తదితర ఆర్థిక సంస్థల ద్వారా మహిళలకు రుణ అవకాశం కల్పించి ఆర్థికాభివృద్ధి పెంపొందించుటకు బలోపేతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మండలాల వారిగా రివ్యూ చేసి ప్రగతి సాధించడంలో వెనకంజలో ఉన్న మండలాలు త్వరలోనే ప్రగతి సాధించాలని అన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం లను మండల అభివృద్ధి అధికారులు వారి వారి మండలాల్లో సమీక్షించి వంద శాతం ప్రగతి సాధించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. బ్యాంక్ లింకేజి క్రింద తీసుకున్న రుణాలను వంద శాతం రికవరీ చేయాలని సీసీ లను ఆదేశించారు. ప్రగతి సాధించని ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభి వృద్ధి అధికారి సురేందర్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ బి.రవికాంత్ , ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, శ్రీనిది జిల్లా మేనేజర్ కిషోర్, పలు శాఖల అధికారులు, డి.పి.ఏం., ఏపిడి లు, ఏ. పి. ఎం. లు, సి.సి. లు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలమర్రి లో అన్నదానం



సూర్యాపేట **(అఖండ భూమి)**
మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి యాదవ కాలని గణేష్ మండపం దగ్గర గురువారం బొల్లం జానయ్య రేణుక దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ముందుగా గణపతి కి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అన్నదాత బోల్లం జానయ్య దంపతులు, సహకార దాత దాసరి సంతోష్ లను ఉత్సవ కమిటీ సన్మానించారు. కార్యక్రమంలో రాపర్తి మహేష్, దాసరి శంకర్, లోడంగి నాగరాజు, పెద్దిరాజు, బొల్లం రాము, అబ్బగోని కిరణ్, కూనుకుంట్ల సందీప్, మురళీ, మామిండ్ల నాగరాజు, పోలెబోయిన శివరాజు, దాసరి వెంకటేష్ , చందుపట్ల మధు, చెరుకుపల్లి ఉపేందర్, నరేష్ నాని, పరమేష్, తిరుపతి తదితరులు ఉన్నారు

# శ్రీరామ కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు.

## -భక్తులకు అన్నదాన ప్రసాదం అందించిన కమిటీ సభ్యులు.





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**
ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని శ్రీరామ కాలనీ గణేష్ మండలి ఆధ్వర్యంలో గణనాథుడి ఉత్సవాలు ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తున్నారు. గణేష్ విగ్రహ దాతగా దొండి లక్ష్మణ్ వ్యవహరించారు.
ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల దేవి లావణ్య శ్రీనివాస్ దంపతులు హాజరైనారు. గణేష్ ఉత్సవాలను కాలనీ వాసులు కన్నుల పండువగా జరుపుకుంటున్నారు.
గణనాథుడి ఉత్సవాలను పురస్కరించుకుని భారీ వినాయకునికి అర్చకులు ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామికి నైవేద్యం. భక్తులకు ప్రసాదాలు అందజేస్తున్నారు.వినాయక ఉత్సవాలతో శ్రీరామ కాలనీలో కాలనీవాసులు, తల్లిదండ్రులు పిల్లలతో పండగ వాతావరణం నెలకొంది.గణపతి నవరాత్రి ఉత్సవాల్లో ఆరవ రోజున భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన ప్రసాదాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ గౌరవధ్యక్షులు నారా గౌడ్,అధ్యక్షుడు రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి కరాటే భోజన్న,కోశాధికారి రఘురాం,కమిటీ సభ్యులు యాదగిరి గౌడ్, జక్క చిన్నారెడ్డి, భూమేశ్వర్, ఈరావత్రి సురేందర్,నాసర్, జి.శ్రీనివాస్,జె. మురళీధర్, కాకతీయ శ్రీనివాస్,భాస్కర్, సాయ రెడ్డి,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నేర నిరూపణ లో సిసి కెమెరాలు చాలా కీలకంగా పనిచేస్తాయి

## ఒక్క సిసి కెమెరా వందమంది పోలీసులతో సమానం: ఏ సి పీ రవికుమార్







బెల్లంపల్లి **(అఖండ భూమి)**
కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా బెల్లంపల్లి రెండవ పట్టణ పోలీస్ లు సీసీ కెమెరాల ఉపయోగం అవనరం పై అవగాహనా కలిపించగా బెల్లంపల్లి పట్టణ%శీ%లోని బైక్ షో రూమ్ ల యజమానుల సహకారం తో 06 సిసి కెమెరాలు కాల్ టెక్స్ బ్రిడ్జ్ పై ఏర్పాటు చేయడం జరిగింది. గురువారం రోజున బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ బైక్ షో రూమ్ ల యజమానుల తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏ సి పీ రవికుమార్ మాట్లాడుతూ..... సీసీ కెమెరాల ఏర్పాటు చేయడానికి సహకరించిన బైక్ షో రూమ్ ల యజమానులకు అభినందనలు తెలిపారు. సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని సిసి కెమెరాలు ఉన్న ప్రాంతాలలో ఎలాంటి కేసులు నమోదు కావడం లేదని,ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని,సీసీ కెమెరాల ద్వారా ఈ మధ్యకాలంలో చాలా కేసులు చేదించడం జరిగిందని తెలిపినారు.కేసుల ట్రయల్ సమయంలో సీసీ కెమెరాలు సాక్ష్యంగా ఉపయోగపడతాయని తెలిపారు గ్రామంలో రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణ గా నిలుస్తాయని తెలిపినారు. మరియు పోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాలు లేని కాలనీలు సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి ముందుకు వచ్చి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారా నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని ఆయన చెప్పారు. సీసీ కెమెరాల ఏర్పాటు కు కృషి చేసిన సీఐ అఫ్జలుద్దీన్, ఎస్ఐ మహేందర్ లను ఏసీపీ రవికుమార్ అభినందించారు...

# మహిళా శక్తి కార్యక్రమాల్లో ప్రగతి సాధించాలి

## జిల్లా కలెక్టర్




కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి మహిళా శక్తి కార్యక్రమాల్లో కామారెడ్డి జిల్లా ముందుండాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకాంక్షించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా లోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు సెర్ప్ డిపిఎం,, ఏపీఎం, సీసీల తో సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమాల్లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు తగిన ఉపాధి మార్గాల కోసం ఎంపిక చేసి బ్యాంక్ లింకేజి, స్త్రీనిధి తదితర ఆర్థిక సంస్థల ద్వారా మహిళలకు రుణ అవకాశం కల్పించి ఆర్థికాభివృద్ధి పెంపొందించుటకు బలోపేతం చేయాలని ఆయన కోరారు.
ఈ సందర్భంగా ఆయన మండలాల వారిగా రివ్యూ చేసి ప్రగతి సాధించడంలో వెనకంజలో ఉన్న మండలాలు త్వరలోనే ప్రగతి సాధించాలని అన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకాలను మండల అభివృద్ధి అధికారులు వారి వారి మండలాల్లో సమీక్షించి వంద శాతం ప్రగతి సాధించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. బ్యాంక్ లింకేజి క్రిందం తీసుకున్న రుణాలను వంద శాతం రికవరీ చేయాలని సీసీ లను ఆదేశించారు. ప్రగతి సాధించని ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభి వృద్ధి అధికారి సురేందర్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ బి.రవికాంత్ , ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, శ్రీనిది జిల్లా మేనేజర్ కిషోర్, పలు శాఖల అధికారులు, డి.పి.ఏం., ఏపిడి లు, ఏ.పి.ఎం.లు, సి.సి.లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు, అధ్యాపకులు, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

## టిపి టిఎల్ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఏ, విజయ్ కుమార్, టిపి టిఎల్ ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయులకు సన్మానం




సూర్యాపేట, **(అఖండ భూమి)**
ప్రైవేటు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని టిపి టిఎల్ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఏ, విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. టిపి టిఎల్ ఎఫ్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని యుటిఎఫ్ కార్యాలయంలో సీనియర్ అధ్యాపకులు, ఉపాధ్యాయులను తెలంగాణ ప్రైవేట్ ఆధ్వర్యంలో జె. నరసింహరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో దశాబ్ద కాలం పైగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో సేవలందిస్తున్న సీనియర్ ఉపాధ్యాయులను గురువారం ఘనంగా సన్మానించారు.ఈకార్యమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కన్వీనర్ ఏ. విజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు.
ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు, నాన్-టీచింగ్ సిబ్బందిని కార్మికులుగా గుర్తించి, వారికి గుర్తింపు కార్డులు, భీమా, ఈ.ఎస్.ఐ., పి.ఎఫ్., గ్రాట్యుటీ వంటి సదుపాయాలు కల్పించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని సూచించారు.ప్రైవేట్ ఉపాధ్యాయుల పేద కుటుంబాల నేపథ్యాన్ని గుర్తించి, వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లు లేదా ఇందిరమ్మ ఇళ్లు, వంటి పథకాల్లో సముచితమైన స్థానం ఇవ్వాలని కోరారు. ప్రైవేట్ టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బందిని రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా అన్ని హక్కులు అందడం సులభమని చెప్పారు. ప్రైవేట్ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రభుత్వంవెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, ఏదైనా ప్రమాదం జరిగితే ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, అలాగే కనీస వేతనాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టి.పి.టి.ఎల్.ఎఫ్ జిల్లా కన్వీనర్ జె. నర్సింహరావు, రాష్ట్ర నాయకులువిజయ్ కుమార్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం, రాంబాబు, ఉయ్యాల నర్సయ్య, దోసపాటి వీరయ్య, నాగమణి, శ్రీనివాస్,సోమరాజు, సైదిబాబు, ,దుర్వాసు,డాక్టర్ పృథ్వీరాజ్, ,ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.